నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
బుధవారం 8 నవంబర్ 2023 : పేజీలు 12

## సీఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష



**అన్నమయ్య బ్యూరో,మేజర్ న్యూస్:** ఈనెల 09 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ జాకియా ఖానం కుమారుడి వివాహ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వస్తున్న నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆదేశించారు. మంగళవారం స్థానిక రాయచోటిలోని కలెక్టరేట్ నందు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నమయ్య జిల్లా రాయచోటి రాకపై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జాకియా ఖానం కుమారుడి వివాహ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 9న అన్నమయ్య జిల్లా రాయచోటి వస్తున్నందున ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సంబంధిత ఏర్పాట్లు వెంటనే మిగతా 2లో

### రాష్ట్రంలో సరైన పని దొరకక..ఇతర రాష్ట్రాలకు

## భవన నిర్మాణ కార్మికులు వలస

**-కడప పార్లమెంట్ టిడిపి ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ భాష**



**కమలాపురం మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేకుండా చేసి వైసీపీ ప్రభుత్వం వారి కడుపు కొట్టిందని కడప పార్లమెంట్ టిడిపి ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఖాదర భాష ఆగ్రహం వ్యక్తంచేశారు. మంగళవారం కమలాపురంలోని టిడిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సరైన పని దొరకక భవన నిర్మాణ కార్మికులు రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు వలస పోతూ ప్రమాదాల బారిన పడి మరణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. రాష్ట్రంలో ఇసుకను దళారులకు అప్పగించి భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొడుతున్నారన్నారు. ఇసుక ధరలు ఆకాశాన్ని అంటుండడంతో పేదవాడి సొంత ఇంటి కల కలగానే మిగిలిపోతుందని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హాయంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల మిగతా 2లో

## సీఎం పర్యటనను విజయవంతం చేయండి

**- కలెక్టర్ వి.విజయ్ రామరాజు**

**-పులివెందుల, ఇడుపులపాయ ఎస్టేట్‌లలో ఏర్పాట్ల పరిశీలన**



**పులివెందుల మేజర్ న్యూస్:** ఈనెల 9, 10 తేదీల్లో జిల్లాలో పర్యటించనున్న ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. మంగళవారం పులివెందుల, ఇడుపులపాయ ఎస్టేట్‌లో హెలిప్యాడ్, వైఎస్ఆర్ ఘాట్. ప్రాంగాణాలను కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ భరద్వాజ్ లతో కలిసి పరిశీలించారు. మొదటగా పులివెందులలోని బాకరాపురం హెలిప్యాడ్, శ్రీకృష్ణ దేవాలయం, ఎపి సిఏఆర్ఎల్ ఆవరణలోని ఆదిత్య బిర్లా టెక్స్ టైల్స్, వ్యవసాయ, ఉద్యాన కళాశాల ప్రాంగణాలను జిల్లా



కలెక్టర్ అధికారులతో కలిసి పర్యటించారు. అనంతరం శిల్పారామంలో ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అందులో ముఖ్యంగా ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేసే జిప్ లైన్, డా. వైఎస్ఆర్ విగ్రహం, మ్యూజిక్ వాటర్ ఫౌంటెన్ లను పరిశీలించారు.అనంతరం ఇడుపులపాయ ఎస్టేట్‌లో హెలిప్యాడ్, ముఖ్యమంత్రి బసచేసే గెస్టు హౌస్, నూతనంగా నిర్మితమైన ఆర్.కె. వ్యాలీ పోలీస్ స్టేషన్ భవనం, నెమళ్ల పార్కులో ప్రజాప్రతినిధుల రివ్యూ మీటింగ్ సభా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ, జేసీ, అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పులివెందుల, ఇడుపులపాయ ఎస్టేట్ ముఖ్యమంత్రి పర్యటనలో ఉన్న వారందరూ మిగతా 2లో

## తంబళ్లపల్లె అభివృద్ధి జిల్లాకే ఆదర్శం

**-వైకాపా జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి**

**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** పెద్దిరెడ్డి కుటుంబం ఎక్కడ ఉంటే అక్కడ అభివృద్ధి ఉంటుందనే ప్రతీతికి నిదర్శనం. గత నాలుగున్నర సంవత్సరాలలో అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిన తంబళ్లపల్లె నియోజకవర్గం నేడు అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచి అన్నమయ్య జిల్లాకే ఆదర్శంగా నిలవడం వెనుక ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి విశేష కృషి ఉన్నట్లు జిల్లా వైకాపా అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి కొనియాడారు. మంగళవారం తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి స్వగృహంలో ఆరు మండలాల వైకాపా నాయకులు, ప్రజా ప్రతినిధుల సమావేశం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో అణగాల వర్గాలతో పాటు బిసి, ఎస్సీ, ఎస్టి, మైనార్టీ వర్గాలకు పెద్దపీట వేసి మంత్రివర్గంలో స్థానం కల్పించి వారి అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసినట్లు తెలిపారు . ముఖ్యంగా మహిళలకు ఆర్థికంగా సామాజికంగా వారి అభివృద్ధి కోసం రాయితీలు కల్పించి మహిళా పక్షపాతిగా మారినట్లు చెప్పారు. నేడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అణగారిన వర్గాల కోసం చేసిన అభివృద్ధి అదేవిధంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిధున్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈనెల 10న చేపట్టిన సామాజిక బస్సుయాత్ర ప్రజా జైత్ర యాత్ర గా నిలిచేలా వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పెద్దిరెడ్డి అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి మాట్లాడుతూ




ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో నేడు సచివాలయ వ్యవస్థతో పరిపాలన క్షేత్రస్థాయిలో సాగి ప్రజా పాలన దేశానికి ఆదర్శమైందని అదేవిధంగా ప్రభుత్వం మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలకు మించి అభివృద్ధి బాట పట్టించి చరిత్రలో మిగిలిపోయాడన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ లు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం సామాజిక సాధికారిక సాధించి ఈ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి చేపట్టిన బస్సు యాత్ర కు అన్ని వర్గాల ప్రజలు హాజరై బ్రహ్మరథం పట్టాలని ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి ఆరు మండలాల వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల వైకాపా మండల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోల్ మోడల్‌గా ఎదగాలి

**-స్కౌట్‌తో క్రమశిక్షణ, సేవాభావం పెంపొందుతుంది**

**- జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్**

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు క్రమశిక్షణతో రోల్ మోడల్ గా ఎదగాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ ఆకాంక్షించారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 74వ ఫౌండేషన్ డే (ఫ్లాగ్ డే) సందర్భంగా మంగళవారం ఉదయం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్కౌట్ అధికారులు, విద్యార్థులు గౌరవ సూచికంగా కలిశారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ గుర్తు తో కూడిన ఫౌండేషన్ డే మిగతా 2లో



## స్కూల్ గేమ్స్‌లో సత్తా చాటిన పోరుమామిళ్ల క్రీడాకారులు

**పోరుమామిళ్ల, మేజర్ న్యూస్:** కడప ఇండోర్ స్టేడియంలో సోమవారం జరిగిన స్కూల్ గేమ్స్ టెక్వాండో పోటీలకు కడప, అన్నమయ్య జిల్లాల నుండి దాదాపు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు పోరుమామిళ్లకు చెందిన టెక్వాండో క్రీడాకారులు అండర్ -14 మరియు అండర్-17 విభాగాలలో పాల్గొని, 7 గురు ఫస్ట్ ప్లేస్ సాధించి రాష్ట్ర స్థాయిలో ఎంపిక అయ్యారని అలాగే స్కూల్ గేమ్స్ సెక్రెటరీ మేడం అరుణ పాల్గొన్నారని తెలిపారు. పోరుమామిళ్ల నుండి కోచ్ ఉస్మాన్ నరసయ్య సుభాష్‌లు పాల్గొన్నట్లుమాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు.




## బయటకి బిజెపి కండువా వేసుకొని లోపల వైసిపికి మద్దతా!

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** బయటికి బీజేపీ కండువా వేసుకొని లోపల వైసీపీకి మద్దతు తెలిపిన వ్యక్తివి నువ్వు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరిని విమర్శించే స్థాయి నీది కాదంటూ బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు ఎ వి సుబ్బారెడ్డిపై అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణ అధ్యక్షులు నిర్మల్ కుమార్ మండిపడ్డారు. బిజెపి కార్యాలయంలో మంగళ వారం ఆయన మాట్లాడుతూ గత నెల 29వ తారీఖున సుబ్బారెడ్డిని పార్టీ సస్పెండ్ చేస్తే బిజెపి నాయకుడినని ప్రెస్ మీట్ పెట్టి రాష్ట్ర అధ్యక్షురాలిపై విమర్శలు చేయడం హాస్యాస్పదం అని ఎద్దేవా చేసారు. గత మూడు సంవత్సరాలుగా బిజెపి నాయకులను బూతులు తిడుతూపార్టీని అప్రదిస్టపాలుచేసి జిల్లాలో పార్టీ విలువలను తగ్గించిన వ్యక్తి సుబ్బారెడ్డి అని వారు అన్నారు. పార్టీలో ఉన్నప్పుడు ప్రధాని నరేంద్ర మోడీని, రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిని పొగిడిన సుబ్బారెడ్డిని ఈరోజు పార్టీ సస్పెండ్ చేయగానే ఈ విదంగా నిందలు వేయడం మంచిదికాదని వారన్నారు. వీలైతే మీపై ఉన్న ఆరోపణలను తొలగించుకొనే ప్రయత్నం చేయాలంటూ హితవు పలికారు. ఇప్పటికే జిల్లాలో పార్టీకి సుబ్బారెడ్డివల్ల చాలా నష్టం జరిగిందని, తను వచ్చిన మూడు సంవత్సరాలలో పార్టీ అభ్యున్నతి కొరకు ఏమి చేసాడో చెప్పాలని డిమాండ్ చేసారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోకపోతే రాబోవు రోజుల్లో తీవ్రమైన పరిణామాలు ఎదురుకొక తప్పదని పట్టణ అధ్యక్షులు నిర్మల్ కుమార్ ఎవి సుబ్బారెడ్డిని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మేధావుల విభాగపు సభ్యుడు డాక్టర్ పాలగిరి శ్రీనివాస్ కుమార్ రాజు, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు రేపన్న శివప్రసాద్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంలో - చీడపీడలకు ఉమ్మెత్త ఆకు కషాయం

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని రామన్నతల పల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో చీడపీడల నివారణ గురించి మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విజయకుమారరెడ్డి పొలంలో రైతు రామయ్య 3 ఎకరాలు అరటి పొలంలో పచ్చ పురుగుకు ఉమెత్తకు ద్రావణం తయారు చేయడం జరిగింది. కావలసిన పదార్థాలు విధానము ఒక డ్రమ్ము తీసుకొని 10 కేజీల ఉమ్మెత్త కు బాగా మెత్తగా దంచుకోని డ్రమ్ములు వేసుకోవాలి, 10 లీటర్ల మూత్రం, 10 లీటర్ల నీళ్లను కలుపుకొని వాటిని 20 రోజులు మొరిగిన తర్వాత వాటిని బాగా కలిసేలా ఉదయం సాయంత్రం కర్ర సహాయముతో సవ్య దిశలో తిప్పుకోవాలి. 20 రోజుల తర్వాత వాటిని వడగట్టుకుని భద్రపరచుకున్నట్లైతే వరకు నిలవ పెట్టుకోవచ్చని ఆయన అన్నారు. వాటి ఉపయోగాలు 20 లీటర్ల నీటికి ఒక్క లీటర్ ద్రావణం కలుపుకొని పిచికారి చేసుకోవాలి. ఆరు ఏడు గంటల వ్యవధిలోనే చిన్న చిన్న పురుగులు చనిపోతాయి దీనిని అన్ని రకాల పైర్లకు వాడుకోవచ్చును. పండ్ల తోటల్లో ఎర్ర చీమలు, చీని నిమ్మ తోటలో ఎగిరే పేను నివారణకు వాడుకోవచ్చును. వేరు పురుగు,నులిపురుగు, శనగపచ్చ పురుగు నివారణకు వాడవచ్చును. మిరపలో ఆకు మచ్చ నివారణ వాడవచ్చును. ఈ కషాయం శక్తివంతంగా నివారణ మందుగా పని చేస్తుంది. ఉమ్మెత్త ఆకులు కాయలు వేర్లు కొమ్మలు అన్నీ కూడా వాడుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, ఫార్మర్ సైంటిస్ట్ నీలావతి, ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ అరుణ రైతులు పాల్గొన్నారు.



## 10 న చెకుముకి టాలెంట్ టెస్ట్

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:** ఈ నెల 10న పోరుమామిళ్ల మండలం లోని అన్ని యాజమాన్యాలలోని పాఠశాలలకు చెందిన 8,9,10, వ తరగతుల విద్యార్థులు (బాల, బాలికలు) జన విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ స్కూల్ లెవెల్ లో నిర్వహించడం జరుగుతుందని జన విజ్ఞాన వేదిక మండల ప్రధాన కార్యదర్శి జి.గురయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు దాదాపీర్, గఫార్ ,ఖాసీం వల్లి తెలిపారు. మండల స్థాయిలో నవంబర్ 30న, జిల్లా స్థాయిలో డిసెంబర్ 17న, రాష్ట్ర స్థాయిలో 2024 సంవత్సరం జనవరి నెల 27,28 తేదీలలో జరుగుతుందని విద్యార్థులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.



## సీఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్ నుండి సీఎం వెళ్లే రహదారి పొడవునా సచివాలయం సిబ్బందిని నియమించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం పర్యటన సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో వారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. హెలిప్యాడ్, బారికేడ్లు, అగ్నిమాపక వాహనం ఏర్పాటు, భద్రతా సౌకర్యం, పార్కింగ్, ప్రోటోకాల్, సేఫ్ రూమ్ సౌకర్యం, విద్యుత్ సరఫరా, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం కల్పన తదితర అన్ని రకాల ఏర్పాట్లు సక్రమంగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ ఎటువంటి తప్పులు దొర్లకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సరఫరా అంతరాయం కలిగితే వెంటనే జనరేటర్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటన లో జెడ్ ప్లస్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని పోలీసులను ఆదేశించారు. అదే విధంగా ముఖ్యమంత్రి కాన్వాయ్, సేఫ్ రూమ్, చికిత్సాపరమైన మందులు ఏర్పాటు చేయడం తోపాటు అంబులెన్స్ కాన్వాయ్ వెంట ఉండేలా చూడాలన్నారు. అనంతరం హెలిపాడ్ ఏర్పాటు చేయబోయే ప్రాంతాన్ని సందర్శించి సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. హెలిపాడ్ నుంచి అభి ఫంక్షన్ హాల్ వరకు బారికేడింగ్ మరియు ఇతర సౌకర్యాల ఏర్పాట్లు, అక్కడ నుంచి రాజధాని ఫంక్షన్ హాల్ వరకు ఏర్పాట్లను పరిశీలించి, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో జిల్లా ఎస్పీ కృష్ణారావు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అడిషనల్ ఎస్పీ, ఆర్డీఓలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనను విజయవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి)బాధ్యతగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుద్ధ్య పనులు పక్కాగా వుండాలని, అలాగే త్రాగు నీటి కొరత లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భద్రతా, పార్కింగ్ అంశాలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాడ ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి, పులివెందుల ఆర్డిఓ వెంకటేశ్వర్లు, జమ్మలమడుగు ఆర్డిఓ శ్రీనివాసులు, జడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి, పోలీసు, ఫైర్ అధికారులు, మున్సిపల్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ శాఖల ఇంజనీర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికులు వలస

(మొదటి పేజీ తరువాయి)సొంతింటి కల నెరవేర్చేందుకు ఉచితంగా ఇసుకను అందించారన్నారు. అలాంటి చంద్రబాబుపై గత ప్రభుత్వ హయాంలో ఇసుకలో అక్రమాలు జరిగాయి అంటూ ఈ సైకో ముఖ్యమంత్రి అక్రమ కేసులు పెట్టిస్తున్నారని మండిపడ్డారు. ఇసుకలో రోజు కోట్ల రూపాయలు తాడేపల్లి ప్యాలెస్ కు కప్పం వెళుతుందని వైసీపీ నాయకులు ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుంటున్నారన్నారు. అలాంటి వ్యక్తులే గంగయ్య దొంగ అన్న సన్నంగా బాబు ను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ సమావేశంలో కాపు నాయకుడు రామయ్య, ఎర్రబల్లి సుబ్బారెడ్డి, శంకర్ రెడ్డి, రెడ్డి కరీం తదితరులు పాల్గొన్నారు.

## రోల్ మోడల్‌గా ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి) స్టిక్కర్స్ పోస్టర్ ను కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్కౌటిజం తో చిన్ననాటి నుండే విద్యార్థులకు సేవాభావం అలవడుతుందన్నారు. తల్లిదండ్రులు, గురువులతో మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ సమాజంపట్ల బాధ్యతగా వ్యవహరించడానికి స్కౌట్స్ శిక్షణ తోడ్పడుతుందన్నారు.

**స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి :ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి**

స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి కోరారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 74వ ఫౌండేషన్ డే (ఫ్లాగ్ డే) సందర్భంగా మంగళవారం ఉదయం జిల్లా సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్కౌట్ అధికారులు, విద్యార్థులు గౌరవ సూచికంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో దేశ భక్తి, నైతిక విలువలు, సామాజిక సేవ పెంపొందడానికి స్కౌట్ శిక్షణ తోడ్పడుతుందన్నారు. స్కౌట్ సర్టిఫికెట్ కలవారికి విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. ప్రతి పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని స్కౌట్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ద్వారా మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. స్కౌట్ క్రమశిక్షణకు మారు పేరని, విద్యార్థి దశలో ప్రతి విద్యార్థి స్కౌట్‌లో చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరాం పురుషోత్తం, డిప్యూటీ డిఇఓ వరలక్ష్మి ,అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్ బాబు, జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.



## పేద బడుగు బలహీన వర్గాలు బాగుపడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** పేద బడుగు బలహీన వర్గాలు బాగుపడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జ్ చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి అన్నారు మంగళవారము ముద్దనూరు రోడ్డు పదహారవ వార్డులో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వైసీపీ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం అనే ముసుగులో 100 రూపాయలు ఇస్తూ తిరిగి 500 రూపాయలు ప్రజల దగ్గర నుండి తీసుకుంటుందని తెలిపారు సైకో ముఖ్యమంత్రి జగను గద్దె దించడానికి సమయం ఆసన్నమైందని అన్నారు రాబోయే ఎలక్షన్ లో ఓటు అనే ఆయుధంతో సైకో జగన్ ప్రభుత్వాన్ని సాగనంపాలని తెలిపారు అభివృద్ధి చేసే కుటుంబం నుంచి వచ్చిన తనను శాసనసభ్యులుగా గెలిపించి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి జయరామిరెడ్డి రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీల కుడు మద్దూరి రామకృష్ణ వార్డు నాయకులు నిడ్జి షరీఫ్ రమేష్ నాయుడు సంజీవరెడ్డి బియ్యం బాషా కొండారెడ్డి లాడ్జి అంకిరెడ్డి యోగి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాణసంచా అమ్మకం దారులు నిబంధనలు పాటించాలి



**పీలేరు మేజర్ న్యూస్:** ఈనెల 12వ తేదీన దీపావళి పండుగ రానుంది ప్రతి ఒక్కరు కుటుంబ సభ్యులతో ఆనందంగా ఆల్హాదకరంగా జరుపుకునే రోజు ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం వ్యాపారస్తులు మార్కెట్ కమిటీ ప్రాంగణంలో వ్యాపార సముదాయంలో వ్యాపారం నిర్వహిస్తున్నారు. మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో బాణాసంచా వ్యాపారస్తుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో తాసిల్దార్ ధనుంజయులు మాట్లాడుతూ ప్రతి వ్యాపారస్తులు నిబంధనలను పాటించాలని పీలేరు పట్టణంలో మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసుకోవడానికి 13 షాపులకు లైసెన్స్ ఇవ్వడం జరిగిందని మిగిలిన రెండు షాపులు బోడుమలు వారి పల్లి వద్ద ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు అనంతరం అగ్నిమాపక అధికారి మస్తాన్ సాహెబ్ ,పీలేరు సిఐ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో పూరి గుడిసెల వద్ద గడ్డివాముల దగ్గర టపాసాలు కాల్చరాదని, చిన్నపిల్లలు టపాసాలు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు పర్యవేక్షణలో జాగ్రత్త వహించాలని తెలిపారు.అలాగే ప్రతి షాపు ముందర ఇసుక బకెట్లు రెండు, నీటితో నింపిన రెండు డ్రమ్ములు పెట్టి ఉంచాలని. వ్యాపార సముదాయ ఆవరణంలో ధూమపానము చేయరాదని, విద్యుత్ వైర్లు షార్ట్ సర్క్యూట్ కాకుండా జాగ్రత్త వహించాలని, దుకాణ సమీపంలో బాణ సంచాలు కాల్చకూడదని, దీనితోపాటు వ్యాపారస్తులు అధిక రేట్లకు టపాకాయలు అమ్మరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టపాసాల యజమానులు ఉదయ్ కుమార్, ఆనంద్, ఎస్ఎల్వి సంజీవయ్య, అధికారులు డిటి సుబ్రహ్మణ్యం, విజయ రెడ్డి, ఇన్చార్జి ఈవో ప్రసాద్ రెడ్డి, పాల్గొన్నారు.

## వైసీపీ నుండి టీడీపీలోకి పలువురి చేరిక



**వీరపునాయునిపల్లె మేజర్ న్యూస్:**బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో వీరపునాయుని పల్లె మండలం గొనమాకుల పల్లె – గ్రామ పంచాయతీలో గ్రామ వాలెంటరీ వెంకట కృష్ణారెడ్డి తో పాటు 10 కుటుంబాలు వైసీపీ పార్టీ నుండి టీడీపీ పార్టీ లోకి కండువ వేసి పుత్త నరసింహారెడ్డి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి ఇంటికి లి"చంద్రన్న" – ప్రవేశ పెట్టిన – సూపర్ సిక్స్లి – పథకాలు వివరిస్తూ, మహిళలను చైతన్య పరుస్తూలి ముందుకు సాగారు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ఒక వరం



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని సూరపురాజు పల్లె గ్రామము నందు జగనన్న సురక్ష కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తాసిల్దార్ బి రామ్మో హన్, గంగరాజుపోడు సర్పంచ్ రామకృష్ణ తదితరులుతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజులు మాట్లాడుతూ చక్కటి వైద్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసి ఆరోగ్యవంతంగా ఉండాలని ఉద్దేశంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్రంలోని కోట్లాదిమంది ప్రజలకు ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకోవాలని, వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రమేష్, సందీప్, ఆసియా, శివశంకర్ రాజు సుబ్బరాజు , గోపి దార్ల చంద్రశేఖర్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రణయ్ కుమార్ హత్య దారుణం

**మైదుకూరు మేజర్ న్యూస్:**మైదుకూరు నియోజకవర్గం లోనిఖాజీపేట మండలం, చెముళ్ల పల్లి పంచాయతీ బాలానగర్ కు చెందిన నా ఆప్తమిత్రుడు మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఉపాధ్యాయుడు ఈరి జోనస్ కుమారుడు ఈరి ప్రణయ్ కుమార్(26)సోమవారం రాత్రి చెన్నూరు కొత్త రోడ్డు లో దారుణంగా హత్యకు గురయ్యారు. ఈ విషయం తెలిసి కడప రిమ్స్ ఆసుపత్రి మార్చురీలో ఈరి ప్రణయ్ కుమార్ మృతదేహాన్ని మంగళవారం ఉదయం తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక మాజీ కార్యదర్శి, ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, తెదేపా సీనియర్ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డిలు సందర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. ప్రణయ్ తండ్రి ఈరి జోనస్ వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. జరిగిన సంఘటనపై కడప డీఎస్పి షరీఫ్ తో చర్చించి కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కఠిన చర్యలు తీసుకుని నిందితుడికి శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని ఆయనకు డీఎస్పీ స్పష్టమైన హామీనిచ్చారు. చెన్నూరు ఎస్ఐ తో కూడా కేసు విషయమై వారు చర్చించారు.



## భార్య గొంతుకోసిన భర్త



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**అన్నమయ్య జిల్లా మదనపల్లిలో అమానుష ఘటన చోటుచేసుకుంది. ఏడాది కాలంగా భార్య ఎడబాటుగా ఉంటోందని కక్ష పెంచుకున్న భర్త తన భార్య మదనపల్లి వద్ద ఒంటరిగా ఉండటాన్ని తెలుసుకుని వెళ్లి వెంట తెచ్చుకున్న కత్తితో అతి దారుణంగా గొంతుకోసి హత్యచేయడానికి పూనుకున్నాడు. మదనపల్లిలో మంగళవారం తీవ్ర కలకలం రేపిన ఘటనపై తాలూకా ఎస్ఐ సుధాకర్ కథనం మేరకు వివరాలు వున్నాయి. స్థానిక సీపీఎం రోడ్డు ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో ఉంటున్న ధనంజయ్ తన భార్య గౌతమి తో గొడవ పడ్డ కారణంగా ఇద్దరూ ఏడాది క్రితం విడిపోయి ఎడబాటుగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో గౌతమి పేరున జగనన్న ఇల్లు మండలంలోని పోతబోలులో మంజూరు కావడంతో ఇంటికి పునాది వేయడానికి కర్ణాటక నుంచి మదనపల్లి కి మంగళవారం వచ్చింది. కొత్తగా నిర్మిస్తున్న ఇంటి వద్ద పునాది నిర్మాణం కోసం మట్టి తోలిస్తూ పనులు చేస్తుండగా, సమాచారం అందుకున్న ఆమె భర్త ధనంజయ్ పూతబోలు జగనన్న కాలనీ వద్దకు చేరుకున్నాడు. ఒంటరిగున్న భార్యపై దాడి చేసి వెంట తెచ్చుకున్న కత్తితో గొంతు కోసి అతి దారుణంగా హింసించాడు. అంతటితో ఆగకుండా బురదలోకి తొక్కేసాడు. గౌతమి ని కొట్టి గొంతు కోసి బురదలో తొక్కడాన్ని గుర్తించిన స్థానికులు ఘటనాస్థలకి చేరుకోవడంతో గొంతు కోసిన గౌతమి భర్త ధనంజయ్ అక్కడి నుండి పరారయ్యాడు. మహిళపై హత్యాయత్నం సమాచారం తెలుసుకున్న ఎస్సై సుధాకర్ సంఘటన స్థలం వద్దకు చేరుకుని బాధితురాలని పరిశీలించి, రక్తపు మడుగులో కొన ఊపిరితో ఉన్న బాధితురాలు గౌతమిని చికిత్స నిమిత్తం పోలీసు వాహనంలోనే హుటాహుటిన స్థానిక జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి ఆమెకు మెరుగైన వైద్యం అందించి ఆమె పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో డాక్టర్లు సలహా మేరకు వెంటనే తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. గౌతమి పై హత్యాయత్నానికి ఇద్దరి మధ్య మనస్పర్ధలు ఏడబాటు తనమే కారణమని ఎస్సై తెలిపారు.

## వృద్ధుడికి వినికిడి యంత్రం అందజేత



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డిచే 72 ఏళ్ల వృద్ధుడికి చెవిటి మిషన్ మంజూరు చేశారు.గత నెల 30న మదనపల్లె కలెక్టర్ కార్యాలయం నందు నిర్వహించిన స్పందన కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లె మండలం,శ్రీనివాస కాలనీకి చెందిన 72 సంవత్సరాల అనిగాని రెడ్డెప్పరెడ్డి చెవిటి మిషన్ కొరకు అర్జీ ఇవ్వడం జరిగింది.మదనపల్లె ఆర్డీఓ మురళి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా,మదనపల్లె మండలం,కోళ్లబైలు పంచాయతీ,అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఆ వృద్ధునికి వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి ఉత్తర్వుల మేరకు వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి చెవిటి మిషన్ అందజేయడం జరిగింది.

## తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపిద్దాం



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** పులివెందుల మున్సిపల్ పరిధిలోని చిన్నారంగాపురం గ్రామంలో బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మంగళవారం మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి గ్రామంలోఇంటింటికి తిరుగుతూ గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ,వారి కష్టాలను తెలుసుకుంటు, వైకాపా రాక్షస పాలన గురించి ప్రజలకు వివరిస్తూ ,టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటువేసి తెలుగుదేశం పార్టీ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. జగనన్న పాలనలో రాష్ట్రం రావణ కాష్టంగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ పల్లె మద్దూరి వెంకట రామిరెడ్డి, తూగుట్ల. మధుసూదన్ రెడ్డి, వెంకట శివారెడ్డి,పట్టణప్రధానకార్యదర్శిషేక్ ఖాసీంవల్లి,నల్లగారి .భాస్కర్ రెడ్డి,తూగుట్ల.సిద్దారెడ్డి, కొమెరనాగరాజు, రంగపురం నాయకులు సుబ్బారెడ్డి,కత్తి సుబ్బారెడ్డి,సంజీవ్,కళ్యాణ్, మరియు టైలర్ రౌఫ్,ఉమ్మర్ తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏపిఎస్ ఆర్టీసీలో మరింత మెరుగైన సేవలు అందిస్తున్నాం

### - డీఎం ఏ మల్లికార్జున్ రెడ్డి

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** ఏపీఎస్ఆర్టీసీలో మరింత మెరుగైన సేవలు అమదించనున్నామని ప్రొద్దుటూరు డిపో మేనేజర్ ఏ మల్లికార్జున రెడ్డి తెలిపారు. మంగళవారం నిర్వహించిన డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రతి నెల డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆ కార్యక్రమంలో ప్రజలు లేవనెత్తిన సమస్యలను దాదాపు పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామన్నారు. మంగళవారం జరిగిన డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో ప్రొద్దుటూరు నుండి దువ్వూరుకు బస్సు నడపాలని అలాగే పట్టణంలోని రామేశ్వరం వరకు బస్సులు కొనసాగించాలని కడప నుండి తిరుపతి వరకు ఎలక్ట్రికల్ ఏసి బస్సులు ప్రొద్దుటూరు వరకు పొడిగించాలని తన దృష్టికి తెచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజలు అడిగిన వాటికి త్వరలోనే పరిష్కారం చూపుతామన్నారు. అలాగే 15 సంవత్సరాలు దాటిన బస్సులను నిలుపువేస్తున్నామని తెలిపారు ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్రంలో 1500 బస్సులు కొనుగోలు చేస్తోందని ప్రొద్దుటూరు డిపోకు కూడా కొత్త బస్సులు వచ్చే అవకాశం ఉందన్నారు దానితో ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామన్నారు. అంతే కాకుండా కార్గో పార్సల్ వ్యవస్థ ద్వారా తక్కువ ధరలకే కిలోమీటర్ల లోపు గా ఉన్న ప్రాంతాలకు డోర్ డెలివరీ ప్రారంభించామన్నారు. ఏపీఎస్ఆర్టీసీ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్గో రమణ తదితరులు పాల్గొన్నారు.



## మండల దూదేకుల సంఘం అధ్యక్షులుగా సుబ్బరాయుడు



**దువ్వూరు, మేజర్ న్యూస్ :**దువ్వూరు మండల నూర్ భాషా దూదేకుల సంఘం అధ్యక్షులుగా దూదేకుల సుబ్బరాయుడు నియమించారు. మంగళవారం దూదేకుల సుబ్బరాయుడు మాట్లాడుతూ తనను మండల దూదేకుల సంఘం అధ్యక్షులుగా రాష్ట్ర దూదేకుల సంఘం అధ్యక్షులు ఎస్ఎస్ బాజీ నియమిం చినట్లు సుబ్బరాయుడు తెలిపారు. దూదేకుల సంఘంను మండలంలో బలోపేతం చేస్తానని, అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు.తనను మండల అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులుకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని సుబ్బరాయుడు తెలిపారు.

## రోగులు వైద్య సేవలు వినియోగించుకోండి

**తంబళ్లపల్లె,మేజర్ న్యూస్:** ప్రతి నిరుపేద రోగికి మనస్సాక్షిగా వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేద్దామని మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్య పిలుపునిచ్చారు. మంగళవారం ఆస్పత్రిలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు ఎక్కడ చూసినా వైరల్ ఫీవర్స్, టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలుతున్నాయని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి నిరుపేద రోగికి సకాలంలో వైద్యం అందించడంలో ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా సహకరించాలని హెచ్చరించారు. సిహెచ్సిలో వైద్యానికి డాక్టర్లు, వైద్య సిబ్బంది, మందులు, రక్త పరీక్షలు, ఎక్సరే, అత్యవసర వైద్య సామాగ్రి, మాత్రలు అందుబాటులో ఉన్నాయని సహచర డాక్టర్లు, వైద్య సిబ్బంది సకాలంలో వైద్య సేవలు అందించి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ప్రతి నిరుపేద ఖరీదైన వైద్యం పొందాలనే ఆకాంక్ష నెరవేర్చాల్సి ఉందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డాక్టర్లు రిచార్డ్, విక్రాంత్ రెడ్డి, కృప, తేజస్వి, సుమలత హెడ్నర్స్ గ్లోరీ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
బుధవారం
8 నవంబర్ 2023

## జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవండి

### -మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్:** మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం లో భాగంగా భాకరాపురంలోని వైయస్సార్ ఆడిటోరియంలో మంగళవారం పులివెందుల మండలం లోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, బూత్ కమిటీ, గృహ సారుదులు, వాలంటీర్లు, విస్తృతస్థాయి సమావేశాన్ని మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ చిన్నప్ప, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమం కోసం అన్ని వర్గాల ప్రజల కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టారన్నారు 2024లో జరిగే ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రతి ఒక్కరు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితులై మళ్లీ జగనన్న నువ్వే కావాలని అంటున్నారన్నారు. జగనన్న ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని. ప్రతి ఒక్కరూ జగనన్న ప్రభుత్వంలో లబ్ధి పొందారున్నారు. 2024 లో జరిగే ఎన్నికలకు సన్నద్ధం కావాలని వారన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని ప్రతి పేదవాడికి నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా అందించే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చే విధంగా జగనన్న కాలనీ పేరుమీద ఊర్లను నిర్మించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ కోడి రమణ, పార్నపల్లి కిషోర్, విజయ్ కుమార్ నాయుడు, కొండలరావు, పురుషోత్తం డేనియల్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సర్వోత్తమ్ రెడ్డి, వైకాపా నాయకులు కో ఆప్షన్ చంద్రమౌళి, వేణుగోపాల్ యాదవ్, రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన సుహాసిని



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లె మండలం చెన్నరాజు పోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని దార్ల సుహాసిని 14 సంవత్సరాల లోపు రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులు తెలియజేశారు. ప్రొద్దుటూరు పట్టణంలో సోమవారం ముగిసిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని వారు తెలిపారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనబరచాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

## ఎస్ఆర్ఐటి కళాశాలలో ఖోఖో క్రీడల సెలెక్షన్స్




**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** స్థానిక కొత్తపల్లె పంచాయతీ పరిధిలో శ్రీసాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల నందు జేఎన్టీయు ఏ స్థాయిలో కో-కో క్రీడలు స్త్రీ పురుషులకు మంగళవారం సెలక్షన్స్ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఇందులో ముఖ్య అతిథిగా సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ జేఎన్టీయు నుండి డాక్టర్ జ్యోజిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ ఎస్సారైటీలో క్రీడల నిర్వహణ ఆనందకరమన్నారు. అలాగే క్రీడల పట్ల పిల్లలు చూపుతున్న శ్రద్ధను మెచ్చుకున్నారు. జేఎన్టీయు పరిధిలో స్త్రీలకు కోకో మొదటి సారి ప్రవేశ పెట్టామని, అయినా స్త్రీలు ఎక్కువ మంది ఇందులో పాలోనడం హర్షనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసెడెంట్ బసిరెడ్డి వీర కుమార్ రెడ్డి, ఛైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి, వైప్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, పిడి లు అహమర్ బాష, చరణ్, నాగేంద్ర పాల్గొన్నారు.

## కందిలో సస్యరక్షణతో అధిక దిగుబడి

### -వ్యవసాయ సహాయ సంచాలకులు ఎంవి శ్రీకాంత్

**కలికిరి మేజర్ న్యూస్ :** కంది పంటలో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు వస్తాయని, వ్యవసాయ సహాయ సంచాలకులు ఎంవి శ్రీకాంత్ అన్నారు. మంగళవారం కలికిరి మండలంలోని పత్తేగడ గ్రామంలోని కంది పొలాలను కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డాక్టర్ వై. పీరు సాహెబ్ మరియు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు ఎమ్.వి. శ్రీకాంత్ పరిశీలించారు. కందిలో వెర్రి తెగులు మరియు శనగపచ్చ పురుగు గుడ్లు గమనించినట్లు వారు తెలిపారు. రైతులు వెర్రి తెగులును గొడ్డుమోతు తెగులు అని అంటారని, ఈ తెగులు ఆశించిన మొక్కలలోఆకులు చిన్నవిగా మారి పత్రహరితం రంగు మారిపోతుందని, దీంతో పూత మరియు కాయ ఏర్పడదని అన్నారు. ఈ తెగులు నివారణకు క్రింద సూచించిన పద్ధతులు పాటించాలని సూచించారు. తెగులు ఆశించిన మొక్కల్ని తీసి నాశనం చేయాలని, ఈ తెగులు నివారణకుగాను పంట విత్తిన 30 రోజుల తర్వాత నీటిలో కరిగే గంధకం రెండు గ్రాములు లీటర్ నీటికలిపి పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా 60 రోజుల దశలలో ప్రొపర్గైట్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారిచేసి వెర్రి తెగులును సమర్థవంతంగా నివారించవచ్చునని తెలిపారు.

## సీఎం పర్యటనను విజయవంతం చేయండి

### - ఇడుపులపాయ ఎస్టేట్ ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



**వేంపల్లె మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రెండు రోజుల జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయరామరాజు అధికారులను ఆదేశించారు. ఈనెల 9,10 తేదీల్లో పులివెందుల, ఇడుపులపాయలో ముఖ్యమంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ విజయరామరాజు ఎస్పీ సిద్ధార్థ్ కౌసల్, జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ భరద్వాజ్ లతో కలిసి ఇడుపులపాయలోని హెలిప్యాడ్, వైఎస్ఆర్ ఘాట్, సిఎం బస చేసే గెస్ట్ హౌస్, నూతనంగా నిర్మితమైన ఆర్కేవ్యాలీ పోలీసు స్టేషన్, నెమళ్ల పార్కులో ప్రజాప్రతినిధులతో రివ్యూ మీటింగ్ సభా ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సీఎం పర్యటనలో ఉన్న వారందరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే త్రాగునీరు కొరత లేకుండా ఉండాలని, పారిశుధ్య పనులు పక్కాగా ఉండాలని సంబంధిత అధికారులను సూచించారు. అంతేకాకుండా భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని, పార్కింగ్, బధ్రతా అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తుగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాడా ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి, పులివెందుల ఆర్డీఓ వెంకటేషు, జమ్మలమడుగు ఆర్డీఓ శ్రీనివాసులు, జడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి, డ్వామా పీడీ యధుభూషణ్ రెడ్డి, వేంపల్లె తహసీల్దార్ ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, ఏఆర్ ఏఎస్పీ కృష్ణారావు, డిఎస్పీ రమణయ్య, పులివెందుల డిఎస్పీ వినోద్ కుమార్, రూరల్ సీఐ గోవింద్ రెడ్డి, వేంపల్లె సిఐ చాంద్ బాషా, ఆయా శాఖల అధికారులు, ఇంజనీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూడే సుధాకర్ నాయక్ పై ఫోక్స్ నిర్భయ చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** వార్డెన్ మంగమ్మ భర్త మూడే సుధాకర్ నాయక్ పైన ఫోక్సో,నిర్భయ చట్టాలు ప్రకారం కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయ్యాలి.వార్డెన్ మంగమ్మ ను వెంటనే సస్పెండ్ చేయ్యాలి.యస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఎస్సీ హాస్టల్ విద్యార్థినీలు పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన హాస్టల్ వార్డెన్ మంగమ్మ భర్త మూడే సుధాకర్ నాయక్ పైన ఫోక్సో, నిర్భయ చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చెయ్యాలని, మూడే సుధాకర్ నాయక్ కు సహకరించిన వార్డెన్ మంగమ్మను వెంటనే సస్పెండ్ చేయాలని యస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు డిమాండ్ చేశారు చేశారు.జమ్మలమడుగు పట్టణం ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మేకల ఆంజనేయులు మాట్లాడుతూ కడప జిల్లాలో లోని ఖాజీపేట మండల కేంద్రాల్లో ఉన్న ప్రభుత్వ ఎస్సీ బాలికల హాస్టల్ లో 9,10 తరగతి విద్యార్థులు పట్ల వార్డెన్ మంగమ్మ భర్త మూడే సుధాకర్ నాయక్ రెగ్యులర్ గా హాస్టల్ లోకి వచ్చి విద్యార్థినిలు పట్ల అసభ్యకారంగా ప్రవర్తిస్తూ వేధింపులకు గురి చేసే వారని ఇవ్వన్నీ వార్డెన్ మంగమ్మ కు తెలిసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తూ తన భర్త కు సహకరిస్తూ వేధింపుల పర్వాన్ని ప్రోత్సహించిందని ఈ వేదింపులను భరించలేక విద్యార్థినిలు వారి తల్లిదండ్రులకు తెలియజేయటం జరిగిందని గతంలో కూడా ఇలాంటి సంఘటనలు సుధాకర్ నాయక్ ఇలాగే ప్రవర్తించాడని అయిన వార్డెన్ మంగమ్మ వాటిని భహిర్గతం కాకుండా విద్యార్థినులను పలుమార్లు బెదిరించడం జరిగింది కాబట్టి ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేసి వార్డెన్ భర్త పైన, కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయ్యాలి, వార్డెన్ మంగమ్మ వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు రాజశేఖర్, ఓబులేసు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ నిర్దేశిత లక్ష్యంగా విద్యార్థి ఎదగాలి

### -జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి

**కడప బ్యూరో, మేజర్ న్యూస్:** విద్యార్థి భవిష్యత్ నిర్దేశిత లక్ష్యంగా.. ప్రణాళిక బద్ధంగా భవిష్యత్ ను నిర్మించుకొని ముందుకు సాగాలని జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి విద్యార్థినులకు సూచించారు.పిఓ మంగళవారం స్టేప్ సీఈఓ సాయి గ్రేస్‌తో కలిసి వేముల కస్తూర్బా విద్యాలయమును సందర్శించి విద్యార్థినులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పిఓ డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ తరగతి గదిలోనే రూపు దిద్దుకుంటుంద ని కావున ప్రతి విద్యార్థి లక్ష్య నిర్దేశం తో చదవాలని, గురువు మరియు తల్లిదండ్రుల పట్ల ప్రేమాభిమానాలు చూపాలని విద్యార్థులకు సూచించారు. మీరుచదివే పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, మీరు నివాసం వుండే ప్రాంతానికి , సమాజానికి మంచి పేరు వచ్చే విధంగా చదవాలని విద్యార్థినులకు సూచించారు. విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకున్న తర్వాత మీ సంతకం ఒక ఆటోగ్రాఫ్ లాగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. డెమో ద్వారా పిల్లలకు పాఠాలు నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి ఒక్కరూ చదువుతోపాటు ఆటలు,పాటలు,క్రీడలు, సాంస్కృతిక భాషపై పట్టు వంటి రంగాల్లో ప్రావీణ్యం పొందాలని అందుకు ఉపాధ్యాయులు అందరూ కృషి చేయాలని పిఓ సూచించారు.ముఖ్యంగా ఇంగ్లీష్ పై ప్రతి విద్యార్థి ప్రావీణ్యం పొందేందుకు జగనన్న విద్యా కానుక లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆక్స్ఫర్డ్ డిక్షనరీ ప్రతి విద్యార్థి కి ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి ఆంగ్లంపై పూర్తిస్థాయి ప్రావీణ్యం పొందాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి పేద విద్యార్థులు కావున మీ తల్లిదండ్రుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పిఓ ఆకాంక్షించారు. రాబోవు పబ్లిక్ పరీక్షలు దృష్టిలో పెట్టుకొని ప్రణాళికాబద్ధంగా ఇప్పటి నుంచే చదవాలని విద్యార్థులకు పిఓ సూచించారు. అందుకు తగిన పూర్తిస్థాయి ఏర్పాట్లను పాఠశాల సిబ్బంది అందరూ సమన్వయంతో ప్రతి ఒక్క విద్యార్థి మంచి మార్కులతో నూరు శాతం ఉత్తీర్ణత పొందేవిధంగా పని చేయాలని ఆదేశించారు. స్టెప్ సీఈవో సాయి గ్రేస్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని విద్యార్థులకు నిజ జీవితంలో రాణించాలంటే మార్కులు, గ్రేడ్లే ప్రామాణికం కాదని ఆసక్తి, సాధన, కృషి, తపన ఉంటే సాధించలేనిది ఏదీ లేదని సాధించడానికి కావలసిన వ్యక్తిత్వాన్ని మన సత్వాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కేవీబీవీ ప్రిన్సిపాల్ శారద , ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డిదే

– అన్నదాతలకు ప్రతి ఏటా రూ.13,500 పెట్టుబడి సాయం – మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా వెల్లడి




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ పాలనలో ఏపీలో వ్యవసాయం పండుగలా మారిందని మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా పేర్కొన్నారు. మంగళవారం వరుసగా ఐదో ఏడాది రైతులకు ముఖ్యమంత్రి జగన్ రైతు భరోసా నిధులను బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లోకి జమ చేశారు.ఇందులో భాగంగా పట్టణంలోని సిఎస్ఐ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎమ్మెల్యే,వైకాపా ప్రజాప్రతినిధులు,నాయకులు,వ్యవసాయ అధికారులు ,రైతులు వీక్షించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే నవాజ్ బాషా మాట్లాడుతూ ప్రజాసంకల్పయాత్ర ద్వారా ప్రజల కష్టాలను నేరుగా చూసిన ముఖ్యమంత్రి అధికారం లోకి వచ్చిన వెంటనే పెట్టుబడి సాయం కింద వైఎస్సార్ రైతు భరోసా–పిఎం కిసాన్ ద్వారా రూ.13,500 అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సున్నా వడ్డీతో రైతులకు విరివిగా పంట రుణాలు అందజేయడంజరుగుతోదన్నారు.ఇక ప్రతి పంచాయతీలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు కావలసిన ఎరువులు, విత్తనాలు,పురుగు మందులను సకాలంలో అంద జేయడం జరుగుతుందన్నారు.ఈ కేంద్రాల సిబ్బంది ద్వారా ప్రభుత్వ పథకాలను రైతులకు సకాలంలో వర్తింప జేస్తున్నారన్నారు.స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి తర్వాత ఆయన తనయుడు, ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతుల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తున్నారని కొనియాడారు.వచ్చే ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రి జగన్ కు అన్నదాతలు అండగా నిలవాలన్నారు. ఇందులో భాగంగా రైతులకు రైతు భరోసా–పీఎం కిసాన్ చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి ఆర్డీవో మురళి,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తట్టి శ్రీనివాసులు రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటరమణ, ఎంపీపీలు ఈ.రెడ్డమ్మ, నరసింహులు,ఆర్బికే చైర్మన్ కత్తి రాజు,వైస్ ఎంపీపీ రమణ,జిల్లా వ్యవసాయ శాఖ జెడి చంద్ర నాయక్,ఏడిఏ దీక్షా కుమారి,ఏవోలు నాగ ప్రసాద్,మురళీమోహన్,రమణ కుమార్,లీలా కుమారి,మోహన్ వైసీపీ నాయకులు వెలుగు చంద్ర,సిద్ధల వేమారెడ్డి,చంద్రా రెడ్డి, నిమ్మనపల్లి జీసిఎస్ఇంచార్జ్‌రామ్మోహన్ రెడ్డి,వైసిపి నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ



**పెద్దతిప్ప సముద్రం, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు తోనే భవిష్యత్తుకు గ్యారెంటీ అని తంబళ్లపల్లి టీడీపీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం పెద్దతిప్ప సముద్రం మండలం బూచిపల్లి గ్రామంలో బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ గ్రామంలోని ప్రజలకు చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో గురించి వివరించారు. ఈ సందర్భంగా భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంచి, రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ ఆనంద్ రెడ్డి, ఎంఎంసీ మాజీ చైర్మన్ శ్రీనాథ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఈశ్వరప్ప, టీడీపీ నాయకులు శివానంద, హరి ప్రసాద్, ఫక్రుద్దీన్, మోటుకు శివ, సిద్ధప్ప నాయుడు, ఎండి మస్తాన్, సుకుమార్, కనకంటి చంద్ర, సెమీఉల్లా, కుడుం రంజిత్ కుమార్, దేవుడునాగరాజు,ఆనంద్, శ్రీనాథ్, పీటీఎం జనసేన మండల అధ్యక్షులు శంకర్,జనసేననాయకులుదేవేంద్ర, సురేంద్ర, సోమశేఖర్, గంగాధర్, నరేష్, కేశవ, సతీష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ పాఠశాల సమస్యలు పరిష్కరించాలి

– అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్



**వాల్మీకిపురం మేజర్‌న్యూస్ :** వాల్మీకిపురం పట్టణం నాయక వీధిలోని ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్, మైనారిటీ నాయకులు ఇలియాజ్ , సైఫుల్లా కలెక్టర్ గిరీషా కు విన్నవించారు. మంగళవారం రాయ చోటిలోని కలెక్టర్ కార్యాలయంలో కలసి పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి లేఖను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తో మాట్లాడుతూ స్థానిక నాయక వీధి ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి వరకు తరగతులు నిర్వహిస్తున్నట్లు , ఈ పాఠశా లలో నలుగురు ఉపాధ్యాయులు పనిచేస్తుండగా 'పని సర్దుబాటు 'ప్రక్రియలో ఇద్దరు ఉపాధ్యా యులను బదిలీ చేశారని , దీంతో ముస్లిం మైనారిటీలకు చెందిన పిల్లలు చదివే పాఠశాలలో తరగతుల నిర్వహణ ఇబ్బందికరంగా మారుతుం దని వివరించారు. ఉపాధ్యాయులకొరతతోఈ పాఠశాలలో చదువు తున్న పిల్లలను తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠ శాలల్లో చేర్పించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, దీంతో పాఠశాల విద్యార్థుల హాజరు శాతం తగ్గిపోతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో 'పని సర్దుబాటు' ప్రక్రియలో ఈ పాఠశాల నుంచి బదిలీ చేసిన ఉపాధ్యాయులబదిలీనినిలిపివేయాలనివిన్నవించారు. అలాగే జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తంకు కూడా వినతి పత్రాన్ని అందజేశారు . అలాగే ఈ పాఠశాలలో గణితశాస్త్ర ఉపాధ్యా యుడిని కూడాన్నియమించాలని కోరారు. ఈ సమస్యపై కలెక్టర్, డీఈవో సానుకూలంగా స్పందించారు.

# రోడ్డు సమస్యలపై ఎస్సీ కమిషనర్ చైర్మన్‌కు వినతి

మాల మహానాడు మైదుకూరు అధ్యక్షుడు తీట్ల చిట్టిబాబు



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం లోని మైదుకూరు మాల మహానాడు అధ్యక్షుడు తీట్ల చిట్టిబాబు మాట్లాడుతూ మైదుకూరు లోని నాన్బారుపల్లె ఎస్సీ కాలనీ లోనికి రోడ్డు లేకపోవడంతో కాల్ మీ సమస్యలు తెలుసుకుని వాటి పోరాట నిమిత్తముకైవిజయవాడలో ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్‌ని మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు నానుబాలపల్లె గ్రామవాసులు ఊరి రోడ్డు విషయములో చైర్మన్‌ని కలవడం జరిగింది. గ్రామ సమస్యలు తెలపడం జరిగింది.ఈ విషయమై ఆర్డిఓతో ఎమ్మార్వోతో సీఐతో అందరితో ఎస్సీ కమిషన్ చైర్మన్ మాట్లాడి రోడ్డు జరిగేలా చేస్తానన్నాడు.ఒకవేళ రూమ్ 15 రోజుల్లో రోడ్డు వేయకపోతే నేను అక్కడికి విజిట్ కి వస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# భవిత భవిష్యత్తు మార్చాలంటే బాబు రావాలి



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** భవిత మార్చాలంటే బాబు రావాలని మాజీ శాసనసభ్యులు వరదరాజులరెడ్డి తెలిపారు. మంగళవారం బాబు షూరిటీ – భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా 7వరోజు సోమవారం సాయంత్రం గోపవరం పంచాయితీ శ్రీనివాసపురం నందు ఇంటి ఇంటికి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిత భవిష్యత్తు మార్చాలంటే బాబు రావాలని, రాష్ట్ర భవిష్యత్తు అంధకారం నుండి తొలగాలంటే చంద్రబాబుని గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. తెలుగుదేశంపార్టీ అధికారం లోకి వస్తు నే చేసే సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల ముందస్తు మనిపేస్టోను ప్రజలకు వివరించి తెలుగుదేశంపార్టీని గెలిపించాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు జిసి పుల్లయ్య, మల్లెల భాస్కర్ రెడ్డి, శివారెడ్డి, గోపవరం రమణ, అంజి, మల్లెల భరత్ రెడ్డి, ద్వారకచర్ల రాఘవరెడ్డి, ద్వారకచర్ల ఈశ్వరరెడ్డి, మార్తల సుబ్బారెడ్డి, ద్వారకనాథ రెడ్డి, మాజీ మిలిటరీ మోహన్ రెడ్డి, ధనుంజయ ఆచారి, నాగేశ్వర్‌రెడ్డి, ఇనయతుల్లా, దేవిరెడ్డి జయరామిరెడ్డి, శివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ, హరినాథరెడ్డి,మాజీకౌన్సిలర్ వెంకటరామిరెడ్డి, వద్ది బాలుడు,చీమల రాజశేఖరరెడ్డి, చెన్నమరాజు పల్లె వెంకటసుబ్బయ్య, వంగల నారాయణరెడ్డి, నారె ప్రతాపరెడ్డి,గూడా మల్లి, కాటిరెడ్డి, శెట్టిపల్లె భాస్కర్ రెడ్డి, మార్తల రఘునాథరెడ్డి, మైనార్టీ నాయకులు గఫార్,ఖదీర్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపక దినోత్సవం

**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాజభవన్ లో గౌరవ రాష్ట్ర గవర్నర్‌అబ్దుల్‌నజీర్ చేతుల మీదుగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బద్వేలుస్కౌట్ విద్యార్థి నీలి కార్తీక్ (పదవ తరగతి) రాజ్య పురస్కార్ అవార్డును స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు జి. వెంకటసుబ్బారెడ్డిపాఠశాల స్కౌట్ మాస్టర్ కొలిశెట్టి శివప్ర సాద్ రావ్, ఉపాధ్యాయులు రామ్మోహన్ బాబు, చింతంరెడ్డి రామచంద్రారెడ్డి, నాగేశ్వర రావు,కొండయ్యపాఠశాల ఉపాధ్యాయులందరూ కార్తీక్ ను అభినం దించారు. ఈ సందర్భంగా పాఠశాల స్కౌట్స్‌గైడ్స్ పట్టణంలో ర్యాలీ నిర్వహించి తదుపరి చెట్ల సంరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫార్మేషన్ డే కేక్ ను కట్ చేసి తమ ఆనందాన్ని ఒకరితో ఒకరు పంచుకున్నారు.



# దర్గాలు,మసీదులకు మహర్దశను తీసుకొస్తాం

– ఎంపీ,ఎమ్మెల్యేల సహకారంతో అభివృద్ధికి కృషి

– అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** దర్గాలు,మసీదులకు మహర్దశను తీసుకురావడమే లక్ష్యమని అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా పేర్కొన్నారు. మదనపల్లి నియోజకవర్గం రామ సముద్రం మండలంలో 3 దర్గాలు,3 మసీదులను ఆయన సందర్శించారు.సోమవారం చెంబకూరు లోని జామియా మసీదు,రామ సముద్రం జామియ మసీదు,కొత్తమసీదు,రామసముద్రం లోని దివానె మస్తాన్నలి దర్గా,రామసముద్రంలో గల మునువల్లా షా ఖాదరీ దర్గా,రామసముద్రం పక్కన హాజ్రత్ సయ్యద్ ఖైరున్నిసా ఖాద్రియాల సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయా మసీదులు, దర్గాలపెద్దలుజిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ను గౌరవంగా ఆహ్వానించడం జరిగింది.అలాగే కమిటీ పెద్దలతోఅయనసమావేశాలునిర్వహించి స్థానికంగా నెలకొన్న సమస్యలు,మౌలిక వసతులు కల్పన గురించి అడిగి తెలుసు కొన్నారు.అలాగే క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానికంగా నెలకొన్న పరి స్థితులను ఆరాతిశారు.ఈ సమావేశాల్లో మసీదు పెద్దలు సిరాజ్ బయ్, ఎం.భాషా, మోదిన్ సాబ్, మౌలానా అక్రమ్ సాబ్,మునీర్,గౌస్ బాషా,అమీర్ బాషా మసీదుపెద్దలు,దర్గాపెద్దలతోకలిసిఅక్కడి సమస్యల గురించి చర్చించారు. ఆయా సమస్యలని ఏమ్మెల్యే నవాజ్ బాషా,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఖాదర్ బాషాల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఇందులో భాగంగా ఎస్.ఏ.కరీముల్లానుమసీదు,దర్గా కమి టీల పెద్దలు దుశ్శాలువ,పూలమాలతోఘనంగా సన్మానించారు.



# టిడిపిలోనికి పలు కుటుంబాలు చేరిక

**కొండాపురం మేజర్‌న్యూస్ :** జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరా మిరెడ్డి ఆధ్వర్యంలో కొండాపురం మండలం ఏటూరు, రామిరెడ్డి పల్లె గ్రామాలకు చెందిన తలారి రమేష్ పలువురు కుటుంబాలు టిడిపి తీర్థాన్ని పుచ్చుకున్నాయి మంగళవారం రోజున జమ్మలమడుగు ఇన్చార్జి భూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. పలువురికి టిడిపి కండువా చేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జమ్మల మడుగు ఇంచార్జ్ భూపేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న వైసీపీ పాలనపై విసుగు చెంది ప్రజలు టీడీపీలో చేరుతున్నారని, టిడిపితోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆయన తెలిపారు. పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో టిడిపి బలోపేతాని చేసి భూపేష్ రెడ్డి గెలుపు కోసం తాము కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారుటిడిపిలోచేరిన వారిలో ఏటూరు గ్రామానికిచెందినతలారిరమేష్, బింగి భాస్కర్, ఓబుల కొండు, బింగి బాలుడు, రాముడు, శ్రావణ కుమార్, నరసింహ, సురేష్, ఆదినారాయణ గౌడ్, ప్రసాద్ రెడ్డి, కుటుంబాలు, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్ర మంలో దేవగుడి నారాయణ రెడ్డి , నియోజకవర్గ పరిశీలకులు మద్దూరి రామకృష్ణ , సీనియర్ నాయకులు సీఎం రమేష్ నాయుడు ,రాష్ట్రకార్యదర్శి జంబా పురం రమణారెడ్డి , మండల అధ్యక్షుడు గండ్లూరు నాగేశ్వర్ రెడ్డి , కడప పార్ల మెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి అరుణ్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ మహిళాఅధ్యక్షురాలుఇందిరమ్మ, మండల మహిళా అధ్యక్షురాలు పద్మజ , మండల ఉపాధ్యక్షుడు శేఖర్ రెడ్డిమండలతెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.



# సేవాభావం పెంపోదించుకోవాలి

## – బండపల్లి పుల్లారెడ్డి వర్ధంతి సందర్భంగా అనాధవృద్ధులకు అన్నదానం

**వేంపల్లె మేజర్‌న్యూస్:** సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవ భావాన్ని పెంపోదించుకోవాలని మధర్ థెరిస్సా అనాధ వృద్ధాశ్రమం నిర్వాహకుడు వెంకట సుబ్బయ్య తెలిపారు. మంగళవారం బండపల్లి పుల్లారెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారులు సాఫ్ట్ వేర్ ఇంజనీర్ బి.చెన్నకే శవరెడ్డి, మీడియా రిపోర్టర్ బి.శివకేశవరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి అనాధవృద్ధులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన కుమారులు మాటా ్లడుతూ అనాధల పట్ల, వృద్దుల పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని, తమ తండ్రి ద్వితీయ వర్ధంతి వేడుకలను అనాధ వృద్ధుల మధ్య నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే వారికి రెండు పూటల భోజన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దాతలు ముందుకు వచ్చి వారికి అండగా నిలవాలని కోరారు. అంతేకాకుండా దాతృత్వాన్ని చాటుకో వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బి.రమాదేవి, పుష్పలత, మహితారెడ్డి, రీతికారెడ్డి, మీడియా ప్రతినిధులు బాషా, శ్రీనాథ్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, ఖదీర్, నెల్లూరు చంద్ర, బాలం మనోహర్, గఫార్, మారుతి, సుబ్బారెడ్డి లతో పాటు చంద్ర ఓబుల్ రెడ్డి, డక్కారమేష్, వేమయ్య తదితరులు పాల్గొన్నారు.


అనాధవృద్ధులకు అన్నదానం నిర్వహిస్తున్న కుటుంబ సభ్యులు

# ఊడవగండ్లలో దోమల నివారణ కొరకు పైరత్రం పిచికారి

## – వైద్యాధికారిణి డాక్టర్ ముంతాజ్



**తొండూరు మేజర్ న్యూస్ :** తొండూరు మండలం సంతకొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఊడవగండ్లలో దోమల నివారణ కొరకు పైరత్రం పిచికారీ చేసి, ఇంటింటా ఫీవర్ సర్వే,లార్వా సర్వే నిర్వహించి మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహనా కల్పించడమైనది. ఈ కార్యక్రమములో వైద్యాధికారిణి. డాక్టర్: ముంతాజ్ ఆశా డే మీటింగ్ లో మాట్లాడుతూ మంచినీటి నిల్వలలో పెరిగే అనాఫిలిస్ దోమ మలేరియా వ్యాధిని వ్యాప్తి చేస్తాయి. ఇంటి పరిసరాల్లోని చిన్న చిన్న నీటి నిల్వలలో పెరిగే ఏడిస్ దోమ డెంగీ చికెన్ గున్యా వ్యాధిని వ్యాప్తి చేస్తాయి. మురికి నీటి నిల్వలలో పెరిగే క్యూలెక్స్ దోమ బోదవ్యాధి. మెదడువాపు వ్యాధిని వ్యాప్తి చేస్తాయి. దోమల వ్యాప్తిని అరికట్టుటకు ఇంటి మురికి కాలువలో చెత్త చెదారం వేయకూడదు. మురికి నీరు ఎప్పుడూ పారినట్లు చూడాలి. కొళాయిల లీకేజి లేకుండ చూడాలి లేకపో యినచో నీరు నిలిచి దోమల ఉత్పత్తి జరుగును. అని డాక్టర్: ముంతాజ్ అన్నారు. సబ్ –యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఎయిర్ కూలర్ లోని నీటిని వారానికి ఒకసారి మార్చాలి. ఇంటి పరిసరాలలో నీరు నిలువకుండా చూడాలి. మురికి నీరు నిల్వలో వారానికొకసారి కిరోసిన్ ఆయిల్ లేక వాడిన ఇంజను ఆయిల్ చల్లంలి, దోమల పుట్టుక వుండదు. ఇంటి పరిసరాలలో పనికిరాని పడవేసిన తొట్లు, డబ్బాలు, టైర్లు, కొబ్బరిచిప్పలు మొదలగు వాటిలో వర్షపు నీరు చేరి దోమల ఉత్పత్తి జరుగును. అలాంటి వాటిని తొలగించంలి. అని సిద్దయ్య అన్నారు. ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రమణ్యం మాట్లడుతూ ఇంటి పై కప్పు వున్న ట్యాంకులకు మూత అమర్చాలి. లేకపోతే దోమలు గ్రుడ్లు పెట్టి పెరుగుతాయి. నీటిని వారానికి పైగా నిలువ నివ్వకూడదు. వారానికి ఒకసారి నీరు మార్చి నింపుకున్నట్లయితే దోమల బెడద వుండదు. పూలకుండీలలో, ఇంటి పైకప్పుపై నీరు నిలువనివ్వకూడదు.సెప్టిక్ ట్యాంకు గ్యాస్ పైపులకు జాలీలు అమర్చంలి . ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రైడే పాటించి అన్ని నీటి నిల్వలను, పాత్రలను శుభ్రపరిచి తిరిగి నీరు నింపుకోవలెను. అని సుబ్రమణ్యం అన్నారు. ఈ కార్యక్రమములో ఆశా కార్యకర్త రుద్రమదేవి పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలకు 20 లక్షలు పరిహారం ఇవ్వాలి

## – కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి అన్వర్

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :**
విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ లో ఆర్టీసీ బస్సు బీభత్సం కారణంగా మృత్యు వాత పడిన కుటుంబాలకు, ప్రభుత్వం 20 లక్షల పరిహారమిచ్చి, చనిపోయిన ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ కండక్టర్ కుటుంబంలో ఒకరి ఉద్యోగం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అన్వర్ డిమాండ్ చేశారు. విజయవాడలో జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదం చాలా బాధాకరమైన విషయం అని ఆయన విచారం వ్యక్తం చేశారు. సంక్షేమమే ప్రధాన అజెండాగా పనిచేస్తున్న వైకాపా ప్రభుత్వం , అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని, రాష్ట్రంలోని రోడ్లు దుర్భరంగా ఉన్నాయని దాని కారణంగానే, వాటిలో తిరిగిన బస్సులు అతి కొద్ది రోజుల్లోనే షెడ్డుకు చేరడం మరియు కాలం చెల్లిన బస్సుల ప్రయాణంతో ఆర్టీసీ బస్సు ప్రయాణం భరోసా లేకుండా పోయిందని ఆయన దుయ్యబట్టారు. ఆర్టీసీని ప్రభుత్వ పరం చేశామని చెప్పుకునే వైకాపా ప్రభుత్వం, నేటి వరకు ఒక్క కొత్త బస్సు కొనకపోగా కనీసం మర మ్మత్తులకు కూడా నిధులు కేటాయించకపోవడం దారుణం అన్నారు విజయవాడ ఆర్టిసి ప్రమాద మృతులకు 20 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని, అలాగే కాలం చెల్లిన బస్సులకు స్వస్తి పలికి, కొత్త బస్సులను కొని, ఆర్టీసీ బస్టాండులను కూడా మరమ్మత్తులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



# ఆర్టీసీ డ్రైవర్లకు సిబ్బందికి సూచనలిస్తున్న ఆర్టీసీ డిఎం



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు పట్టణంలోని ఆర్టీసీ డిపో నందు ఆర్టీసీ డ్రైవర్లకు మరియు సిబ్బందికి డ్రైవరు ప్రవీణ్ భద్రతాచర్యలపై పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈరోజు స్థానిక ఆర్టిసి గ్యారేజీ వద్ద డిపో ఉద్యోగస్తులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎం ప్రవీణ్ మాట్లాడుతూ బస్సుల కండిషన్ ఎలా ఉన్నదని, కార్మికులకు ఏమన్నా సమస్యలు ఉన్నాయా, పరికరాలు ఏమన్నా అవసరమైతే తన దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. డ్రైవర్ సోదరులు బస్సులు తీసుకొని వెళ్లేటప్పుడు బ్రేక్, స్టీరింగ్, క్లచ్ తదితర పరికరాలు తప్పనిసరిగా పరిశీలించుకునే డ్యూటీలోకి వెళ్లాలన్నారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత డ్రైవర్ల పై ఉన్నదని సూచించారు. అనంతరం డిపోలోని బస్సులను గ్యారేజీ వద్ద స్వయంగా వెళ్లి డిఎం ప్రవీణ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్యారేజీ ఇంచార్జ్ కంబగిరి స్వామి ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# జనసేన తోనే సమస్యల పరిష్కారం

## జనసేన పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి మలిశెట్టి వెంకటరమణ ఆధ్వర్యంలో 121 వ రోజు పవన్ అన్న ప్రజా బాట కార్యక్రమాన్ని ఉస్మానగర్, ఎర్రబెల్లి, బ్రాహ్మణ వీధి, లలో పవన్ కళ్యాణ్ ఆశయాలను సిద్ధాంతాలను జనసేన పార్టీ గాజు గ్లాస్ గుర్తును ప్రజల్లోకి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాటల రామయ్య మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీని ఆదరించండి మన భవిష్యత్తు మన పిల్లల భవిష్యత్తు బాగుంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, జనసేన నాయకులు కొత్తూరు వీరయ్య ఆచారి, గోపి, నారా కిషోర్, గోవర్ధన్ ఆచారి, చౌడయ్య, పోలిశెట్టి శ్రీనివాసులు, జనసేన వీర మహిళలు జెడ్డా శిరీష, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ జెడ్పిటిసి రాచ పూటి నాగభూషణ్ జయంతి

**బద్వేల్ రూరల్ మేజర్‌న్యూస్ :** గోపవరం మండలంలోని గోపవరం గ్రామంలో ఉన్న హై స్కూల్ నందు మాజీ జడ్పిటిసి రాచపూటి నాగభూషణం జయంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం వారి కుమారులు మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ దిలీప్ గుప్తా ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు సుమారు 25 వేల రూపాయల విలువగల స్టడీ మెటీరియల్ను బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా చేతుల మీద అందజేశారు సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని మారుమూల ప్రాంతాలైన మండల పరిధిలో కూడా బాల బాలికల కోసం ఇంటర్మీడియట్ కళాశాలలను కూడా ప్రారంభించారు ఇది శుభ పరిణామమని స్థానిక ప్రజలందరూఅడాచైర్మన్ గురు మోహన్ అడ్మిన్ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి వైఎస్ఆర్ పార్టీ నాయకులు శ్రీరాములు యద్దారెడ్డి మల్లికార్జునరెడ్డి సర్పంచ్‌వెంకటసుబ్బయ్య ప్రధానో పాధ్యాయులు నాగమణి టీచర్ సత్యానంద రెడ్డి చెన్న కృష్ణారెడ్డి విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# నియంత పాలనకు స్వస్తి పలుకుదాం

- ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ
- చంద్రబాబుతోనే రాష్ట్ర, ప్రజాభివృద్ధి సాధ్యం
- విస్తృత రీతిలో బాబు షూరిటి భవిష్యత్తు గ్యారంటీ

**వేంపల్లె మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అవలంభిస్తున్న నియంత పాలనకు స్వస్తి పలకాలని టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని టి వెలమ వారిపల్లి గ్రామంలో ఆ పార్టీ మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని విస్తృత రీతిలో నిర్వహించారు. అనంతరంవైకాపా ప్రభుత్వ వైఫల్యాను ఎండగడుతూ..చంద్రబాబు అక్రమ అరెస్టు, టిడిపి మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ 45 ఏళ్ల రాజకీయఅనుభవం, 14 ఏళ్ల పాటు సిఎంగా పనిచేసిన టిడిపి అధినేత చంద్రబాబుపై ఏలాంటి అధారాలు లేకుండా అక్రమ కేసులు బనాయించి, జైల్లో పెట్టడంఅన్యా యమన్నారు. చంద్రబాబుపై వస్తున్న ప్రజాదరణనుచూసి ఓర్వలేక వైకాపా ఈ దుశ్శాసన చర్యకు పాల్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే సామాన్య ప్రజలపై విద్యుత్, బస్సు ఛార్జీలు, నిత్యా వసర వస్తువుల ధరలు పెంచి, వైకాపా ప్రభుత్వం రాక్షసానందం పొందుతుందని ధ్వజ మెత్తారు. మరో ఆరు నెలల కాలంలో రాష్ట్రంలో తమ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాష్ట్ర ప్రజలందరికీ సుపరిపాలన అందు తుందని చెప్పారు. రాష్ట్రాభి .వృద్ధి, ప్రజాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమ న్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, నందిపల్లి రామగంగిరెడ్డి, ఆర్వీ రమేష్, పాపిరెడ్డి, టిడిపి ఉపాధ్యక్షుడు వీరభద్ర, గ్రామస్తులు రాజశేఖర్ రెడ్డి, ఎద్దుల రామాంజనేయులురెడ్డి,నాగేశ్వరరెడ్డి, చిన్న గంగిరెడ్డి, సుభాన్ బాషా, నాయకులు మహమ్మద్, డక్కారమేష్, శ్రీను,పోతిరెడ్డిశివ,రెడ్డయ్య,నాగ భూషణం, చెంద్రాయుడు, ఈశ్వరయ్య, సుధాకర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, గణేష్‌నాయక్ తదితర టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

# బిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర అమోఘం

## యూనివర్సిటీ చేస్తే మరింత ప్రయోజనం - అడిషనల్ డీజీ మాదిరెడ్డి ప్రతాప్ రెడ్డి కితాబు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా, మదనపల్లి పట్టణంలోని బిటి ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర అమోఘమైందని అడిషనల్ డీజీ మాదిరెడ్డి ప్రతాప్ రెడ్డి కితాబునిచ్చారు.మంగళ వారం ఆయన మదనపల్లి పర్యటనకు విచ్చేసిన సందర్భంగా కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శతవసంతాలకుపైగా చరిత్ర కలిగినటువంటి కళాశాలను సందర్శించడం ఆనందంగా ఉందన్నారు.వారసత్వ సంపదగా చారిత్రాత్మక బీటీ కళాశాల గొప్పతనాన్ని నేటి విద్యార్థి యువత ఆదర్శంగా తీసుకోని కళాశాల ప్రతిష్టను పెంచడానికి ముందుండాలని సూచించారు.ఇందులో భాగంగా కళాశాలలో రాయలసీమకే తలమానికంగా ఉన్న అతి పెద్ద లైబ్రరీని,నోబుల్ గ్రహిత రవీంద్ర నాద్ ఠాగూర్ బస చేసిన కుటీరం,జాతీయ గీతాన్ని బెంగాలీ నుండి ఆంగ్లం లోని రవీంద్ర నాద్ ఠాగూర్ తర్జుమా చేసిన ప్రదేశంతోపాటు శత సంవత్సరాల పైగాకు వయసు కలిగిన కళాశాల శిలా పలకాన్ని కళాశాల సందర్శించడంతోపాటు కళాశాలను కలియ తిరిగారు.అలాగే కళాశాల ప్రిన్సిపాల్ ఆనంద రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ వెంకట శివా రెడ్డిలను అడిగి కళాశాల గొప్పతనాన్ని తెలుసుకొన్నారు. అంతే కాకుండా కళాశాలలో చదివి గొప్పస్థాయికి ఎదిగిన పూర్వ విద్యార్థుల వివరాలు తెలుసుకోవడం జరిగింది.ఇలాంటి కళాశాలను మరింతగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని అభి ప్రాయపడ్డారు.బావితరాల ఉజ్వల భవిష్యత్తు కోసం కళాశాలను యూనివర్సిటీగా అభివృద్ధి చేస్తే మరెంతో మందికి ఇక్కడ విద్యను అభ్యసించే అవకాశం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ ఎస్.ఐ హరిహర ప్రసాద్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# వెలుగులో అంతర్జాతీయ ప్రోస్తేటిక్స్, ఆర్థోటిక్స్ డే

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో అంతర్జాతీయ ప్రోస్తేటిక్స్ ఆర్థోటిక్స్ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాడాక్టర్‌కవిత ఫీజియోథెరపిస్ట్ విచ్చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ప్రభుత్వం,మినిస్ట్రీ అఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ నేషనల్ ట్రస్ట్ వారి ఉత్తర్వుల మేరకు అంతర్జాతీయ ప్రోస్తేటిక్స్ ఆర్థోటిక్స్ దినోత్సవ కార్యక్రమాన్ని వెలుగు సంస్థ నందు నిర్వహించడం జరిగిందని తెలిపారు.అనంతరం డాక్టర్ కవిత మాట్లాడుతూ ఈ కృత్రిమ కాళ్ళు చేతులు,బ్రేస్లు స్పిన్లు గురించి అందరికి తెలియజేశారు. శారీరక వైకల్యాలు వున్నా వ్యక్తులు ఆరోగ్యకరమైన, గౌరవప్రదమైన జీవితాలను జీవించడానికి సామజిక జీవితంలో పాల్గొనడానికి ఈ ప్రోస్తేటిక్స్ ఆర్థోటిక్స్ ఒక వరమని తెలిపారు.వెలుగు చిన్నా రులను పరీక్షించి వైకల్య ంతో బాధపడుతున్న చిన్నారులకు ఫీజియోథెరపీ, కాలిఫర్స్,సపోర్టివ్ పాదరక్షలను సూచించారు. ఇంకాఎక్కువఇబ్బంది ఉన్న చిన్నారు లకు తిరుపతి బర్డ్స్ ఆసుపత్రికి రెఫర్ చేశారు. చిన్నారుల తల్లిదం డ్రులకు, ఉపాధ్యాయులకుకొన్నిసలహాలనుఅందించారు.ఈ కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ ఆర్. భాగ్యలక్ష్మి, వెలుగుప్రిన్సిపాల్‌పి.లీనా కుమారి, వెలు గుసిబ్బం దిస్వీటీ,చిన్నారులతల్లిదండ్రులు,సిబ్బంది పాల్గొన్నారు.



వైసీపీ మండల కన్వీనర్ మాధవరెడ్డి

# బస్సు యాత్రను విజయవంతం చేద్దాం

**ములకలచెరువు,మేజర్ న్యూస్** : ములకలచెరువులో ఈ నెల 10న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి సారథ్యంలో జరిగే సామాజిక సాధికారిక బస్సు యాత్రకు మండలంలోని వైకాపాశ్రేణులు జనత రంగమై తరలిరావాలని మండల కన్వీనర్ మాధవరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 56 నెలల వైకాపా ప్రజారంజక పాలనపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బడుగు బలహీన వర్గాలకు చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలతో పాటు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిధున్ రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి మరో మారు వారి ఆశీర్వాదం కోసం చేస్తున్న ఈ బస్సు యాత్ర ప్రతి వైకాపా కార్యకర్త విజయవంతం చేయడానికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మోహన్ రెడ్డి, ఎంపీపీ సాయిలీలా ఉమా మహేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల విద్యార్థిని పరామర్శించిన పైడేపల్లి కిషోర్

**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్ :** కడప డిమ్స్ నందు విద్యార్థి రెడ్డమ్మను పరామర్శిస్తున్న ఎస్ పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ పైడిపల్లి కిషోర్ ఎస్పీఎఫ్ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నరసింహ పైడిపల్లి కిషోర్ మాట్లాడుతూ నందలూరు మండలం ఆడపూరు గురుకుల పాఠశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న రెడ్డమ్మ అనే విద్యార్థి పాఠశాల సెకండ్ ఫ్లోర్ నుండి క్రింద పడి తీవ్ర గాయాల పాలైన రెడ్డమ్మను మెరుగైన చికిత్స అందించాలని రిమ్స్ లో ఉన్న సిబ్బందిని కోరారు అంతేగాక విద్యార్థి రెడ్డమ్మ రైట్ కాల్ విరగడం తలకు గాయాల పాలు కావడం తనను తీవ్ర ది గ్భ్రాంతికి గురి చేసిందని ఇన్చార్జి వార్డెన్‌నాగమణినిన్న విద్యార్థికి సంఘటన జరిగితే నేటికీకూడాఆవిద్యార్థియొక్కదుస్తువు లను మార్చ కుండాఅలాగే పెట్టి నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారని గతంలోఆగురుకులపాఠశాలయందుఅనేక సంఘటనలు జరిగిన గోప్యంగా వ్యవహరించడం చాలా బాధాకరమని డిసిఒవారిపై తగు చర్యలు తీసుకునే విధంగాముందుకువెళ్లాలనివిద్యార్థినిరెడ్డమ్మ ఆరోగ్య బాగోగులు అన్నీ కూడా వార్డెన్ దగ్గరుండి చూసుకోవాలని మెరుగైన చికిత్స కొరకు విద్యార్థిని తిరుపతి,విజయవాడ, హైదరాబాద్ వంటి హాస్పిటలకు పంపించాలని పైడిపల్లి కిషోర్ డిమాండ్ చేశారు.



# తీర్థయాత్రలకు కార్తీక మాసంలో ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

## - డిపో మేనేజర్ గోవర్ధన్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణ ప్రజలకుకార్తీక మాసం సందర్భంగా తీర్థయాత్రలకుప్రతి కార్తీక సోమవారం రోజు భక్తుల సౌకర్యార్థ కోసం శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడప నున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం డి ఎం కార్యాలయంలో తో మాట్లాడుతూ యాగంటి మహానంది నందవరం రామేశ్వరం కన్నతీర్థం లకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు వేసినట్లు డిపో మేనేజర్ గోవింద్ రెడ్డి తెలిపారు. ఈ క్షేత్రంలో దర్శించుటకు భక్తులకు పెద్దలకు 550 రూపాయలు పిల్లలకు మూడు వందల రూపాయలు టిక్కెట్ ధర నిర్ణయించినట్లు డిపో మేనేజర్ తెలిపారు ఈ టిక్కెట్లను ఆన్లైన్లో కూడా ఉదయం ఐదు గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు రిజర్వేషన్ చేసుకోవచ్చు అలాగే శబరిమల యాత్రకు అయ్యప్ప భక్తులకు బస్సులు అద్దెకిచ్చుటకు సిద్ధంగా ఉన్నామని డిపో మేనేజర్ చెప్పారు కిలోమీటర్ బాడుగ 62 రూపాయలు ఉండగా అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం 57 రూపాయల కుదించినట్టు తెలిపారు అంతేకాకుండా రోజుకు 480 కిలోమీటర్ల ప్రయాణం సాగిస్తుండగా భక్తుల సౌకర్యార్థం 420 కిలోమీటర్లకు తగ్గించినట్టు తెలిపారు అంతేకాకుండా ప్రైవేట్ వాహనాలకు ఇతర రాష్ట్రాలకు అప్పుడు టాక్స్ కట్టాలి అదే ఆర్టీసీ బస్సు అద్దెకి తీసుకుంటే ఇతర రాష్ట్రాలకు టాక్స్ కట్టవలసిన అవసరం లేదని తెలిపారు.

# చెకుముకి గోడపత్రికలఆవిష్కరణ



**వాల్మీకిపురం మేజర్‌న్యూస్ :** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ గోడపత్రికలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడుప్రభు చరణ్ మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా చెకుముకి సైన్ సంబరాలను జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తోందన్నారు. విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచన దృక్పథాన్ని పెంపొందించడం, సైన్స్ పట్ల ఆసక్తిని కలిగించడం, మూఢనమ్మకాలపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమన్నారు. పాఠశాల స్థాయిలో నవంబర్ 10న, మండల స్థాయిలో నవంబర్ 30న, జిల్లాస్థాయిలో డిసెంబర్ 17న, రాష్ట్ర స్థాయిలో జనవరి 27 28వ తేదీల్లో చెకుముకి సైన్స్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఆసక్తి కలిగిన విద్యార్థులు పది రూపాయలు చెల్లించి చెకుముకి పరీక్షలలో పాల్గొనాలని తెలిపారు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కల్పన, ఉపాధ్యాయులు ధన లక్ష్మమ్మ, జ్యోతి, ఉమాదేవి, రేఖ, శోభన, శైలజ, బోధ నేతర సిబ్బంది ధనంజయ, దిలీప్ కుమార్ పాల్గొన్నారు.

# మంచి ఫలితాల సాధనకు తల్లిదండ్రుల సహకారం అవసరం

## - ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి వెల్లడి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గోపతి బాలకృష్ణ మూర్తి అధ్యక్షతన విద్యార్థినులు, తల్లితండ్రుల సమావేశం నిర్వహించారు.మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మూడు యూనిట్ టెస్టులు,క్వార్టర్లీ పరీక్షలు,విద్యార్థినులు సాధించిన ఫలితాలు,పని దినాలు,హాజరు,క్రమశిక్షణ,తల్లి తండ్రుల భాద్యత,గురువుల బాధ్యత,కళాశాల పనివేళలు వంటి విషయాలపై సమావేశం లో ప్రిన్సిపాల్ అందరితో చర్చించి,మంచి ఫలితాల సాధనకు సహక రించాలని కోరారు.ఈ విషయంలో విద్యార్థినుల తల్లితండ్రులకు పలు సూచనలు ఇచ్చారు.ఈ సమావేశానికి 90 శాతం మంది తల్లిదండ్రులు హాజరు కావడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో అధ్యాపకులు శివ పార్వతిదేవి,ఇందుమతి గంగయ్య,శ్రీదేవి,సతీష్,మోహన్,చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## జగనన్న కాలనీ లే అవుట్ పై సమీక్ష సమావేశం



**చెన్నూరు మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యే పి.రవీంద్ర నాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని కనపర్తి లేఅవుట్లో జగనన్న కాలనీకి సంబంధించి గృహ నిర్మాణాలపై మంగళవారం సాయంత్రం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ మాట్లాడుతూ కనపర్తి లేఅవుట్లలో నిర్మించే జగనన్న గృహ నిర్మాణ పనులను కాంట్రాక్టర్లు వేగవంతం చేయాలని తెలిపారు. దీనికి సంబంధించిన హౌసింగ్ అధికారులు ఎప్పటికీ కప్పుడు ప్రోగ్రెస్ రిపోర్టు తెప్పించుకొని పనులను వేగవంతం చేసే దిశగా చూడాలని తెలిపారు. ఇప్పటికే ఆలస్యం అయిందని ఇక మీదట అలాంటి అలసత్వం లేకుండా చూడాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. అనంతరం హౌసింగ్ డి ఈ మాట్లాడుతూ కనపర్తి జగనన్న లేఔట్లలో ఇప్పటికీ 670 పక్కా గృహాలలో 93 గృహాలకు స్లాపులు వేయడం జరిగిందన్నారు. అలాగే 352 గృహ నిర్మాణాలకు సంబంధించి స్లాబ్ లెవల్ కు గోడలు వచ్చాయని తెలిపారు. అదేవిధంగా 218 ఇండ్లకు సంబంధించి బేస్ మట్టాలు పూర్తయ్యాయని ఇవన్నీ కూడా జనవరి ఫిబ్రవరి కల్లా పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు కాంట్రాక్టర్ కూడాపనులువేగవంతం చేయడం జరుగుతుందనిచెప్పడంజరిగిందని వారు తెలియజేశారు. కార్యక్రమంలోఎంపీడీవోసుబ్రహ్మణ్యంశర్మ,హౌసింగ్ఏఈమీనిల్ పాల్గొన్నారు


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
**మైదుకూరు నియోజకవర్గంలో**
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
**రాయచోటిలో**
రాయచోటి క్రైం, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
గుర్రంకొండ
**రాజంపేట నియోజకవర్గంలో**
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి రూరల్, అర్బన్
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
**యన్.ఆరీఫ్ అలి** రీజినల్ మేనేజర్
**ఇర్షాద్ బేగ్** బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## వైఎస్సార్ రైతు భరోసా నేరుగా రైతు అకౌంట్లో...



**బద్వేల్‌రూరల్ మేజర్ న్యూస్ :** డా.వై.యస్.ఆర్ రైతు భరోసా – పి. యం.కిసాన్ వరుసగా ఐదో ఏడాది రెండో విడత జిల్లా స్థాయి కార్యక్రమం బద్వేల్ లోని బొజ్జిరెడ్డి మెమోరియల్ కళ్యాణ మండపం లొ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బద్వేల్ శాసన సభ్యురాలు డా. సుధా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చెప్పిన మాట ప్రకారం రైతు భరోసా నగదు వరుసగా ఐదో ఏడాది రెండో విడత నేరుగా రైతుల ఖాతాల్లో వేయడం జరుగుతా ఉంది అని తెలపడం జరిగింది. అదే విదంగా ప్రతి సచివాలయం పరిధి లో ఒక రైతు భరోసా కేంద్రం ను ఏర్పాటు చేసి రైతులకు కావలసిన అన్ని రకాల సదుపాయాలను నేరుగా రైతుల ముంగిటికి తేవడం ఒక చరిత్ర అని తెలపడం జరిగింది. అదే విదంగా ప్రతి నియోజకవర్గం లో అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు చేసి విత్తనాలు ఎరువులు పురుగుల మందుల నాణ్యత పరిశీలించి రైతులకు నాణ్యమైన ఇంపుట్స్ సకాలం లో అందిస్తుంది అని తెలిపారు.వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలహాదారులు తిరుపాల్ రెడ్డి మాట్లాడుతు ఈ ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలపడం జరిగింది. వ్యవసాయ శాఖ ద్వారా రైతు భరోసా పి. యం. కిసాన్ ద్వారా పెట్టుబడి సహాయం కింద సంవత్సరానికి 13500/. చొప్పున, ఇన్పుట్ సబ్సిడీ, పంటల భీమా, సున్నా వడ్డీ లేని పంట రుణాలు రైతులకు సకాలం లొ అందిస్తూ రైతులకు ప్రభుత్వంఅన్నిరకాలుగాఅండగాఉంటుంది అని తెలిపారు. తదనంతరం జిల్లా లోని 210481 మంది రైతులకు సంబంధించి 84.94 కోట్ల రూపాయల మెగా చెక్కు, బద్వేల్ నియోజక వర్గానికి 32136 మంది రైతులకు సంబంధించి న 14 కోట్ల రూపాయల మెగా చెక్కు ను రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పంచాయితీ రాజ్ సలహాదారులు నాగార్జున రెడ్డి, ఆప్కాబ్ ఛైర్మన్ ఝాన్సీ , మునిసిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి,అడా చైర్మన్ గురు మోహన్, సగర కార్పొరేషన్ చైర్మన్ రమణమ్మ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుత్త లక్ష్మి దేవి , వ్యవసాయ శాఖ జెడిఏ నాగేశ్వర్ రావు, ఆత్మ పిడి విజయలక్ష్మి, డిడిఏ మాధవి, ఏడిఏ నాగరాజు, ఏడిఏమురళీధర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ సాయి, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్స్, అన్ని మండలాల యం.పి.పి.లు, జడ్.పి.టి.సిలు, మండల అధ్యక్షులు,సర్పంచులు,యం.పి.టి.సిలు,మండలాల వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొనడం జరిగింది.

## నాడు నేడు పనులను పరిశీలన



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** పాఠశాలలో నాడు నేడు రెండవ దశ పనులను మంగళవారం క్వాలిటీ కంట్రోల్ ప్రాజెక్టు మౌనిటరింగ్ అధికారి బుగ్గయ్య పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన నాడు నేడు రెండవ దశకు సంబంధించిన పలు రికార్డును పరిశీలించారు చిలమకూరు పాఠశాల యొక్క రికార్డులను పనుల యొక్క నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు అనంతరం తిప్పలూరుగ్రామం పాఠశాలను సందర్శించి రికార్డులుపరిశీలించారుప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి


## సమాజంలో ఆడ, మగ ఇద్దరు సమానమే

### జిల్లా మాస్ మీడియా అధికారిణి భారతి – లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే గుర్తింపు రద్దు

**వేంపల్లె మేజర్ న్యూస్:** సమాజంలో ఆడ, మగ ఇద్దరు సమానమే అని జిల్లా మాస్ మీడియా అధికారిణి భారతి పేర్కొన్నారు. మంగళవారం మండలపరిధిలోని తాళ్లపల్లె పిహెచ్సి నందు డాక్టర్ స్వాతిసాయిఆధ్వర్యంలోఆశాడే సమావేశం నిర్వహించారు. అలాగే సచివాలయాల వారిగా ఆయా ఏఎన్ఎం, ఆశాలతో ఆమె సమీక్షించారు. ప్రతి రోజు లాగిన్, లాగౌట్ చేయాలని, గర్భిణులకు 12 వారాల్లో నమోదుపై హైరిస్క్ ను గుర్తించి, త్వరగా చికిత్స అందించవచ్చున్నారు. ఆమె మాట్లాడుతూ ప్రీ–కాన్సెప్షన్ మరియు ప్రీ–నేటల్ దయాగ్నోస్టిక్ టెక్నిక్ (పీసిపిఎన్డీడిటి)చట్టంను దేశంలో భ్రూణ హత్యలు నిర్మూలన, లింగ నిష్పత్తి నిరోధిం చేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే ఆసుపత్రుల గుర్తింపు రద్దు, 3 ఏళ్ల పాటు జైలుశిక్ష, రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అలాగే లింగ నిర్ధారణ ద్వారా ఆడబిడ్డలను అంతమొందించడం వల్ల భవిష్యత్తులో ఆడబిడ్డల సంఖ్య గణనీయంగా తగ్గి, సమాజంలో అక్రమచర్య జరిగే అవకాశంఉందనిఆమెచెప్పారు. అంతేకాకుండా బేటి పడావో–బేటిబచావో గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నిజాముద్దీన్, సిహెచ్‌ఓలు వెంకటరత్నం, మౌనికమ్మ, హెచ్ఇ షఫిఉన్నిషా, ఫకృద్దీన్, సూపర్వైజర్లు వెంకటలక్ష్మి, అరుణదేవి తదితరులు పాల్గొన్నారు.



ఆశాడే సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా మాస్ మీడియా అధికారిణి భారతి

## బిసి సంక్షేమ హాస్టల్లో జిల్లా అధికారుల విచారణ

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట బాలికో ఉన్నత పాఠశాల సంక్షేమ వసతి గృహంలో మంగళవారం జిల్లాస్థాయి అధికారులు తనిఖీలు నిర్వహించి ఎస్ఎఫ్ఐ నాయకులు చేసిన ఫిర్యాదు పై విచారణ చేపట్టారు. సంక్షేమ వసతి గృహంలో విద్యార్థినీలకు నాణ్యమైన ఆహారం అందలేదని, వార్డెన్ శోభారాని లేని విద్యార్థులను పట్టికలో చేర్చి హాజరు వేస్తున్నారని ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు అందడంతో జిల్లా కలెక్టర్ గిరీష పి ఎస్ ఆదేశానుసారం జిల్లా ప్రత్యేక కలెక్టర్ శ్రీకళ, జిల్లా పంచాయతీ అధికారిధనలక్ష్మి,జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సందప్ప లు మంగళవారం సంక్షేమ వసతి గృహం సందర్శించి విద్యార్థి సంఘాల నాయకుల సమక్షంలో విచారణచేపట్టారు.విద్యార్థినీలతోమాట్లాడివివరాలుసేకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక కలెక్టర్ శ్రీకళ మాట్లాడుతూ స్పందనలో వచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం సంక్షేమ వసతి గృహంలో విచారణ చేపట్టడంజరిగిందని,నివేదికనుకలెక్టర్ కు సమర్పించనున్నట్లు తెలియజేశారు.



## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్యాయత్నం



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** ఆర్థిక సమస్యల కారణంగా ఓ వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. కురబలకోట మండలంలో మంగళవారం సాయంత్రం జరిగిన ఘటనపై ముదివేడు పోలీసులు బాధితుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని వనమ రెడ్డి గారి పల్లి పంచాయతీ నడింపల్లికి చెందిన ఎర్రప్ప కొడుకు ఉప్పుతోళ్ల సోమశేఖర్(45) స్థానికంగా ఇటుక బట్టీలలో పనిచేస్తూ భార్య లక్ష్మీదేవి తన కుమార్తెలను పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో స్థానికంగా చేసిన అప్పులు ఆర్థిక ఇబ్బందులు సమస్యల కారణంగా జీవితం పై విరక్తి చెంది మంగళవారం సాయంత్రం ఊరికి సమీపంలోనే చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి ఊరి నుంచి తప్పించి బాధ్యతని చికిత్స నిమిత్తం 108 వాహనములో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి అతనికి మెరుగైన వైద్యం అందించిన ఫలితం లేకపోవడంతో మెరుగైన చికిత్స కోసం వెంటనే తిరుపతి రుయాకు వెళ్లాలని డాక్టర్లు సూచించారు. డాక్టర్ల సలహా మేరకు సోమశేఖర్ ను తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై ముదివేటి ఎస్సై ముబిన్ తాజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**రోడ్డు ప్రమాదంలో దంపతులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన మంగళవారం రామసముద్రం మండలంలో జరిగింది. ఇందుకు సంబందించి బాధితుని కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. రామసముద్రానికి చెందిన దంపతులు షామీర్ (42), మున్ని (38) సొంత పనిమీద బైకులు పుంగనూరుకు బయలుదేరారు. స్కూటర్ మార్గమధ్యంలోని రామసముద్రం మండలం మోడల్ స్కూల్ వద్దకు వెళ్లగానే ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించిపోయి బైకు అదుపుతప్పి పడి ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని స్థానికులు108 వాహనములు చికిత్స నిమిత్తం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగాడాక్టర్లుపరీక్షించిషామీర్ పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో తిరుపతికిరివర్‌చేశారు.కేసుదర్యాప్తులోఉందనిఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు.

## నాటు సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**నిమనపల్లి మేజర్‌న్యూస్ :** నాటు సార విక్రయిస్తున్న నిందితున్ని నిమ్మనపల్లి పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. నిందితుడి అరెస్టుకు సంబందించి ఎస్సై రామకృష్ణ కథనంమేరకు వివరాలు ఇలా వున్నాయి.. మండలంలోని రాచవేటి వారిపల్లి గ్రామం వద్ద నాటు సారాయి అమ్ముతున్న గారబురుజుకు చెందిన రాజు(40) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుండి 20 లీటర్ల నాటు సారా సీజ్ చేసి నిందితున్ని పోలీస్ స్టేషన్కు తీసుకు రావడం జరిగిందని చెప్పారు. విచారణ అనంతరం కేసు నమోదు చేసి అరెస్టు చేశామని ఎస్ఐ తెలిపారు.

## ప్రస్తుతం విద్యా రంగం ఎదుర్కొంటున్న సవాళ్లపై సదస్సు

**కె.వి పల్లి మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూ.టి.ఎఫ్) కె.వి.పల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ప్రస్తుతం విద్యా రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు ఉపాధ్యాయుల కర్తవ్యంపై విద్యా సదస్సును మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జి .కొత్తపల్లిలో బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహించబడునని మండలంలోని పనిచేస్తున్న ఉపాధ్యాయులు, విద్యారంగ మేధావులు పాల్గొని సదస్సును జయప్రదం చేయవలసిందిగా యుటిఎఫ్ సంఘ నాయకులు తెలియజేశారు.

## అభివృద్ధి నిరోధకుడు ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ మోహన్ రెడ్డీ మరల మనకి అవసరమా?

– జనసేన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ ముక్రం చాన్



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** జనసేన రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ ముక్రం చాన్, మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న పరిణామాలును వివరిస్తూ రాష్ట్రాన్ని సీఎం జగన్‌అప్పుల ఊబిలోకి నెట్టేసి 11 లక్షల కోట్లు రుణభారం ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై ఉందని మోపడమే కాకుండా కేంద్రం నుంచి రాష్ట్రానికి వివిధ రకాల అభివృద్ధి పనులు ప్రాజెక్టులు కొరకు.. మంజూరైన నిధులు అన్నింటిని పనులు చేయకుండానే ఆ నిధులను తన జోబులు నింపుకుంటూ అభివృద్ధి పనులను అడుగడుగునా. అడ్డుకుంటూ రూపాయలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి నిరోధకుడుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మారాడని ఇలాంటి ముఖ్యమంత్రి మళ్ళీ మనకు అవసరమా! ఒకసారి ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించాలని . వైకాపా ప్రభుత్వం . కేంద్ర ప్రభుత్వ ము ఇచ్చే కొన్ని పథకాలకు తన స్టికర్ తగిలిం చు కొని ఆ పద కాలను తామే ఇస్తునట్టు డప్పు కొట్టు కుంటున్నాడు ఈ వై సి పి ప్రభుత్వం లో అంగన్వాడీ లకు ఇచ్చే పాల పాకెట్స్, గర్భిణీ లకు ఇచ్చే ఆహారం లో కూడ ఏండీ పోయిన బల్లులు పాములు వస్తున్నాయి ఆంధ్రప్రదేశ్ ని అంత కల్తీ మద్యం తో నింపి తాగుబోతులను తాకట్టు పెట్టి అప్పులు చేస్తున్నాడు వ్యవసాయం కి ఉపయోగ పడే ప్రాజెక్టు లు ఎక్కడ కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు రాష్టంలో యవతకి ఉద్యోగ ఉప్పాది లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు మన ఆంధ్రప్రదేశ్ పరిస్థితి చేపలు మాంసం అమ్ముకొని బతికే స్థాయి కి దిగజారి పోయింది ఒకవేళ ఎవరు అయినా ప్రభుత్వం ని విమర్శలు చేస్తే తప్పుడు కేసులు పెట్టి జైలు కి పంపిస్తున్నారు ఉమ్మడి అన్నమయ్య జిల్లా లో అనమయ్య డ్యామ్ తెగి పోయి చాలా రోజులు గడుస్తున్న దాని విషయం ఎప్పుడు పట్టించు కున్న పాపన పోలేదు ఇసుక ని బ్లాక్ మార్కెట్ లో అమ్ముకుంటువేల కోట్లు గడిస్తున్నారు ప్రతి ఇంటికి ఉపయోగపడే నిత్యవసర వస్తువులు కరెంటు బిల్లులు విపరీతంగా వస్తున్నాయని, వివరీతంగా ధరలు పెరగడంతోసామాన్య ప్రజలు కుటుంబం గడవాలంటే జీవనం . చాలా కష్టంగా ఉంది అన్నారు వచ్చే ఎన్నికల్లో వైకాపాను చిత్తు చిత్తుగా ఓడిస్తే తప్ప రాష్ట్రం బాగుపడదని చెప్పారు. రాజంపేట ఎంపి ఎప్పుడు కూడ రాజంపేట అభివృద్ధి గురించి పట్టించు కోలేదు అన్నారువీరి కారణం గానే రాజంపేట జిల్లా కేంద్రం కాకుండా రాయచోటి కి తరలి పోయింది రైల్వే కోడూరు యం యల్ ఏ 3సార్లు గెలిశారు కానీ ఆ నియోజకవర్గం లో అభివృద్ధి శూన్యం అధికారంలో ఉండి అభివృద్ధి చేయాల్సిన నాయకులు అభివృద్ధి పనులు జరగడం లేదు అన్నారు. జిల్లాలో రాయచోటి మదనపల్లె ప్రాంతాల్లోనీటి ఎద్దడి ఎక్కువగా తెలిపారు. ఇలాంటి సమయంలో గాలేరు నగరి, హంద్రీనీవా ఇలాంటి ప్రాజెక్టు ల గురించి పట్టించు కోలేదు రూపాయి అవినీతి నిరూపించ కుండా స్కిల్ డెవలప్మెంట్ కేసులో చంద్రబాబు ని అక్రమంగా అరెస్టు చేశారని, జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందుతూ ఫైబర్ గ్రిడ్, ఇన్నర్ రింగ్ రోడ్డు, అంగళ్లు ఘటనల పైన కేసు పెట్టి వేధించేందుకు ప్రయత్నించారని అన్నారు.లి. జీవోలు ఇచ్చిన అజయ్ కల్లాం రెడ్డిని జగన్ రెడ్డి ఇంతవరకు కనీసం విచారణ చేపట్టలేదని అన్నారు.లినాలుగేళ్లలో కల్తీ మద్యం అమ్మకాలతో రూ. 24 వేల కోట్లు దిగమింగావ్ జగన్ రెడ్డి నీకు సిగ్గుగా లేదా మద్యం దోపిడీని ప్రజలకు తెలియ కుండా చేయాలని ప్రయత్నిస్తున్నాడని తెలిపారు. ప్రీ విలేజ్ ఫీజు తగ్గించారనే ఆరోపణ పచ్చి అబద్ధమని తెలిపారు. లికల్తీ మద్యం అమ్ముతూ జగన్ రెడ్డి దాదాపు 40 లక్షల మంది ఆరోగ్యాన్ని పాడు చేశాడని, 30 వేల మంది బలైపోవడానికి కారణమ య్యారని అన్నారు. జగన్ రెడ్డి తన దోపిడీ కోసం తీసుకొచ్చిన నూతన మద్యం విధానం వల్ల ప్రభుత్వ ఖజానాకుఎలాంటి ఆదాయం లేకపోయినా తాడేపల్లి ప్యాలెస్ కు మాత్రం వేల కోట్లు చేరుతున్నాయని ఆరోపించారు.లిఅధికారంలోకి వస్తే మధ్యాన్ని పూర్తిగానిషేధిస్తామనిఫైవ్‌స్టార్ హోటళ్లకు మాత్రమే పరిమితం చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన సంగతి మరచి పోయావా ఈ విషయాలను అని గమనించినప్రజలుమార్పుకోరుకుంటున్నారు అం దుకే జనసేన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి గా కలిసి ఎన్నికలలో పాల్గొని రాబోయే ఎన్ని కలలో అఖండ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## బండిఈశ్వర్ పై పెట్టిన అక్రమకేసును ఎత్తివేయాలి : ప్రజాసంఘాల డిమాండ్



**రాయచోటి , మేజర్ న్యూస్:** గత నెల 27వ తేదీన సుండుపల్లె మండలం జీకే రాచపల్లి నందు దళితులపై దాడి చేసిన ఎమ్మెల్యే మేడ మల్లికార్జున రెడ్డి వర్గీలపై ఎస్సీ, ఎస్టీ కేసును పెట్టడంతో జీర్ణించుకోలేని వ్యతిరేక వర్గీయులు దళితులపై ప్రతి కేసు పెట్టి అందులో గొడవకు ఎటువంటి సంబ ంధం లేని దళిత నాయకుడు బండి ఈశ్వర్ పేరు చేర్చి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయాలని ప్రయత్నిస్తూ, అతని పేరును ఎఫ్ ఐ ఆర్ లో సుండుపల్లి ఎస్ ఐ పొందుపరచడం అన్యాయమని ఈ విషయాన్ని ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం పక్కన అంబేద్కర్ ఫ్లెక్సీ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థ రాజ్యాంగాన్ని విస్మరించి రాజకీయ నాయ కులకు వత్తాసు పలకడం చట్టాన్ని ఉల్లంగిచడమే అవుతుందని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దోచుకొని దాచుకోవలనే క్రమంలో భాగంగా నే దళితుల పై ఇటువంటి దాడులు జరుగుతున్నట్లు ప్రజా సంఘాలు ఖండిస్తున్నాయి.ఈ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలన లోకి వచ్చిన తర్వాత దళితులనే టార్గెట్ చేసి కొన్ని వేల మంది దళితులపై దాడులు చేసి ఎంతోమంది చావు కు కారణమైన విషయాన్ని ప్రజా సంఘాలు తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశాయి.ఈ విధానాలు కొనసాగితే రాబోవు ఎన్నికలలో వైఎస్ఆర్ సీపీకి రాజకీయ భవిషత్ ఉం డదని, ఓటుతో తగు బుద్ధి చెప్పవలసి వస్తుందని ప్రజాసంఘాలనాయకులు హెచ్చరించాయి. వెంటనే పోలీసు ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా కేసులో ముద్దాయిని చేసిన బండి ఈశ్వర్ పేరు తొలగించాలని,దళితుల పై దాడి చేసి గాయపరిచిన వారిని వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలని వారుడిమాండ్‌చేశారు.ఈకార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర కో కన్వీనర్ రామాంజనేయులు మాల మహానాడు అధ్యక్షులు బండి ఈశ్వర్. యం,ప్రదీప్ కుమార్‌శిభ్యాలనాగేశ్వరావు,నవతయువజన సంఘం నాయకులు పామయ్య కెవి రమణ డివి రమణ రామకృష్ణ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

## తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించడంలో బిఎల్వోలు విఫలం ఆర్‌డీఒకి పిర్యాదు

రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ : తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించడంలో బిఎల్వోలు పూర్తిగా విఫలమయ్యారని వారు అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ వారిష్టానసారంగా ఓటర్ల జాబితాను తయారు చేస్తున్నారని ఈరోజు ఆర్డివోకార్యాలయంలో నిర్వహించిన ఓటరు జాబితా సమావేశంలో పలు రాజకీయ పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డికి ఫిర్యాదు చేశారు. పేరుకే ప్రతి మం గళవారం ఆర్డీవో కార్యాలయంలో ఓటరు జాబితా పై ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రకర్బందీగా ఓటరు జాబితాను తయారు చేస్తాం మీకు ఎలాంటి సమస్యలు ఉన్న ఫిర్యాదులు ఇవ్వమని మీరు చెబుతున్నారని కానీ క్షేత్రస్థాయిలో మాత్రం ఓటర్ జాబితాను గందరగోళంగా తయారు చేస్తున్నారని ఆర్థిక దృష్టికితీసుకొచ్చారు. ముసాయిదా ఓటరు జాబితాలో లోపాలు ఎక్కువగా ఉన్నాయని.. ముఖ్యంగా రెండు సంవత్సరాలుగా మృతి చెందిన మృతుల పేర్లు పలు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల పేర్లు ఒక ఇంటి నెంబర్ తో పదుల సంఖ్యల ఓట్లు ఉన్నా యనిఆదేవిధంగాఒక కుటుంబానికి సంబంధి ంచిన కుటుంబ సభ్యుల నాలుగైదు పోలింగ్ కేంద్రాల్లో ఉండేటట్లు ఓటరు జాబితాను తయారు చేశారని ఇదిఎవరికి ఉపయోగమని ఆర్డీవో కు విన్నవించారు. హెరీటల్ జాబితాల్ని లోపరహితంగా రూపొందిం చడంలో ఎన్నికల సంఘం ఘోరంగా విఫలమైంద నానికి ఇదే నిదర్శనమని తెలిపారు. ప్రజాస్వామ్య బద్ధంగాఎన్నికలనిర్వహించాల్సిన క్రతు వులో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఎంత మాత్రం సబబు కాదని తెలిపారు ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను ఏమాత్రం పట్టించుకోకుండా అధికార పార్టీనాయకులకుఅనుకూలంగా ఓటరు జాబితాలను తయారు చేయడం దారుణం అన్నారు. అందించిన ఆ మాట్లాడుతూ సక్కా, ఓటర్ల జాబితా తయారీ విషయంలో ఎవరి ఒత్తిడులకు తలొగ్గ కుండ బిఎల్వోలు పనిచేసేందుకు సత్వర చర్యలు చేపట్టి లోపాలు లేని ఓటుల జాబితా తయారు చేసేందుకు చర్యలు తీసుకుంటామని రాజకీయ నాయకులకు చెప్పారు.రాజంపేట తహశీల్దారు సుబ్రమణ్యం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల విజయభాస్కర్, సిఐటియునాయకులురవికుమార్, జనసేన నాయ కులు కత్తి సుబ్బరాయుడు, కోలాటం నరసింహులు. తెలుగుదేశం నాయకులు ప్రవీణ్ పాల్గొన్నారు.

# పునాది రాళ్ళకే పరిమితమా....? ఉక్కు పరిశ్రమ నిర్మించరా...?

### కడప ఉక్కు పరిశ్రమకు నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టాలి – జయప్రదం చేయాలని విద్యార్థి యువజన సంఘాల పిలుపు



**బద్వేల్ రూరల్ మేజర్‌న్యూస్ :** కడప ఉక్కు పరిశ్రమను ప్రభుత్వ రంగంలో ఏర్పాటు చేయాలని విశాఖ ఉక్కును పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 8వ తేదీన జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ ను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్ లు పిలుపునిచ్చారు. మంగళవారం బద్వేల్ పట్టణంలో పలు విద్యాసంస్థలు అధినేతలకు యూనియన్ లీడర్లకు సర్కులర్స్ ఇచ్చి బందుకు సహకరించాలని బందును విజయవంతం చేయాలని వారిని కోరారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్ లు మాట్లాడుతూ ఇంకా ఎన్నేళ్లని రాయలసీమను కరువు సీమని చెప్పుకుందాం. ఎన్నాళ్ళని ఉద్యోగాల కోసం, ఉపాధి కోసం వలసలు వెళదాం. పాకుల నిర్లక్ష్యానికి బలి అవుతూనె ఉందానారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంలో కడప ఉక్కు పరిశ్రమ నిర్మించాలని చట్టం చేశారుకదా మరి ఎందుకు నిర్మించలేదు అని ప్రశ్నించారు ఇప్పటికి ఉక్కు పరిశ్రమకు ముగ్గురు ముఖ్యమంత్రులు మూడు శంకుస్థాపనలు, నాలుగు పునాదిరాళ్ళు వేశారే తప్ప కనీసం 300 కోట్ల రూపాయలు కూడా నిధులు కేటాయించకుండా ఉక్కు పరిశ్రమ ఎలా నిర్మాణమవుతుందన్నారు. రాయసీమలో వానలు తక్కువగా కురవచ్చు కానీ ఖనిజ సంపద వనరులు విరివిగా ఉన్నాయి. వాటి ద్వారా పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డి 2007 జూన్ 10న జమ్మలమడుగు మండలం చిటిమిటి చింతల వద్ద బ్రహ్మణి ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేసి రెండు సంవత్సరాల్లో పూర్తి చేసి ప్రత్యక్షంగా పరోక్షంగా లక్ష మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. అందుకు 10,760 ఎకరాల భూమిని తక్కువ ధరకు కొనుగోలుచేసి కేటాయించారు. మరో 4 వేల ఎకరాలు విమాశ్ర యానికి కేటాయించారు. ఆయన ప్రమాదంలో మరణించిన తరువాత గాలి జనార్ధన రెడ్డి అవినీతిమూలంగా పరిశ్రమ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ప్రభుత్వమే 9 స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఆధ్వర్యంలో పరిశ్రమ నిర్మించాలని ఎన్నో పోరాటాలు చేసిన ఫలితంగా రాష్ట్ర విభజన జరిగే సందర్భంలో పార్లమెంటులో చేసిన విభజన చట్టలో ఉక్కు పరిశ్రమను నిర్మించాలని చట్టం చేశారు. 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబునాయుదు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కౌగిలిలో ఒదిగి 2018 తరువాత ప్రత్యేక హెూదా, విభజన హామీలు నెరవేర్చుకోలేకపోయి పార్లమెంటులో చేసిన దానికి విలువ లేదని బిజెపి ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లా మైలవరం మండలం కంబాలదిన్నె వద్ద 2018 సెప్టెంబర్ 27వ తేదీన 18 వేల కోట్ల అంచనా వ్యయంతో మూడు మిలియన్ టన్నుల సామర్థ్యంతో రాయలసీమ ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేశారు. నిధులు కేటాయించలేదు. ఆయన అధికారం కోల్పోయారు. అధికారం చేజిక్కించుకున్న ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2019 డిసెంబర్ 23వ తేదీన జమ్మలమడుగు సమీపంలో ఆంధ్రప్రదేశ్ హైగ్రేడ్ స్టీల్ లిమిటెడ్ పేరుతో ఉక్కు శ్రీ పరిశ్రమకు శంకుస్థాపన చేసి పునాదిరాయి వేసి, నాలుగోసారి ఫిబ్రవరి 15, 2023న శంకుస్థాపన చేశారు. నిధులు కేటాయించకుండా మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని ఉత్తుత్తి హామీలు ఇచ్చారు. ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని దండు కట్టి మోసం చేస్తున్న పాలకులపై దండయాత్ర చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఎవరోవస్తారు ఏదో చేస్తారు అనుకుంటే పొరపాటే మనం మన హక్కుల కోసం పోరాడే సాధించుకుందాం. 8న జరిగే విద్యాసంస్థల బంద్ జయప్రదం చేద్దాం అని నినదించారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ . బద్వేల్ పట్టణ అధ్యక్షులు ఎస్కే మస్తాన్ షరీఫ్, పట్టణ నాయకులు యువరాజ్ , రోషన్, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# టపాసుల లైసెన్స్ నిబంధనలు అతిక్రమిస్తే కఠినచర్యలు



తహసిల్దార్ రమాకుమారి

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** టపాసులు తాత్కాలిక లైసెన్స్ తీసుకున్న దుకాణదారులు నిబంధ నలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని దువ్వూరు తహ సీల్దార్ రామకుమారి పేర్కొన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ మండలంలో 3 దుకాణాలకు లైసెన్సులు రావడం జరిగిందన్నారు. టపాసులు దుకాణదారులు నిబంధనలు పాటించాలని పాటించ కపోయి, ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఒక్కొక్క దుకాణానికి దూరం ఎంత ఉండాలని ఆ విధంగా స్థలం అగ్రిమెంట్లు తీసుకువచ్చినతరువాత వాటిపై దుకాణదా రులకు క్షుణ్ణంగా తెలియజేస్తామన్నారు. సామా న్యుడికి అందుబాటులో ఉండేలా దీపావళి పండుగ వాతావరణం తీసుకురావాలని అధిక ధరలతో విక్రయించిన అటువంటి వాటిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని కూడా ఆమె తెలిపారు. వరుస క్రమంలో దుకాణాలు ఉంటాయన్నారు. దుకాణాల వద్ద ఇసుకతో పాటు నీటి సదుపాయం దుకాణదారులు చూసుకోవాలన్నారు. విద్యుత్ టపాసులకు దూరంగా ఉండేలా విద్యుత్ వెలుగులు వైర్లు అతుకులు లేకుండా జాగ్రత్త పడాలని ఆమె అన్నరు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుం డా దుకాణదారు జవాబు దారీగా నిలవాలన్నారు. ప్రజల కు ఇబ్బందికరంగా ప్రవర్తించినదుకాణదారులపై చర్యలు తీసుకుంటామన్నారు. వారికి ఇచ్చిన పరిధిలో దుకాణాలు ఏర్పా చేసుకోవడం అటువంటి వారిపై తమ రెవెన్యూ సిబ్బంది పర్యవేక్షిస్తారని కచ్చితంగా నిబంధనలు పాటిం చాలని దుకాణదా రులకు ఆమె తెలియజేశారు. నిబంధనలు పాటించని వారిపై కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా ఎవరైనా టపాసులు అమ్మిన వారిపై కఠినచర్యలు తప్పవని ఆమె తెలిపారు.

# దళిత వాడలలో పర్యటించని బద్వేల్ మున్సిపల్ కమిషనర్...

**బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ :** పేదల కాలనీలకి ఒక పరిపాలన పెద్దల కాలనీలకు మరో పరిపాలన అంటూ ఎస్సీ కాలనీలను విస్మరిస్తూ వివక్ష చూపిస్తున్న మున్సిపల్ కమిషనర్..బద్వేల్ పట్టణానికి ముఖ్యమంత్రి సభలో 130 కోట్లు నిధులను విడుదల చేసి బద్వేల్ అభివృద్ధికి పాటుపడతానని చెప్పిన ఇంతవరకు అభివృద్ధి చేయకపోవడం పాలకుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతుందని ఎస్సీల స్మశాన స్థలాలను అభివృద్ధి చేస్తామని ప్రగల్బాల్ పలికిన మున్సిపల్ పాలకులు అభివృద్ధి చేయడం లో విఫలమయ్యారని సిపిఐ జిల్లా సమితి సభ్యులు పడిగ వెంకటరమణ సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దుల్లపల్లి బాలు పేర్కొన్నారు. సిపిఐ వార్డు పర్యటనలో భాగంగా ఈరోజు ఉదయం 31 వార్డును పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సురేందర్ నగర్ లో స్మశాన స్థలానికి నిధులు కేటాయించిన ఒక టిప్పు కంకర ఒకటి ఇసుక దానిలో వేసి వదిలేయడం దుర్మార్గంలో వెంటనే ఆ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని. వెంటనే స్మశాన స్థలానికి పోవు దారిని సిసి రోడ్లు వేసి స్మశాన పోవు దారిలో ఉన్న కాలవపై బ్రిడ్జిని వెంటనే నిర్మాణం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కాలనీలో డ్రైనేజీ కాలనీ లేకపోవడం వల్ల ఎస్సీ కాలనీల చుట్టూ మురికి నీరు చేరి రోగాల బారిన పడే స్థితి ఏర్పడిందని ఈ డ్రైనేజీ వ్యవస్థ మున్సిపల్ కమిషనర్ గారికి కనపడలేదా కనపడిన పట్టిన పులిహరించడం కమిషనర్ వివక్షకు నిదర్శనమని వారన్నారు రోజు వార్డులలో పర్యటిస్తున్నాను మధ్యలో మున్సిపాలిటీ చాలా బాగా ఉందని చెప్పి చెప్పుకుంటున్న కమిషనర్‌కి దళితవాడలో ఉన్నటువంటి మురికి కాలువలు వేయని సిసి రోడ్లు ఆయనకు కనపడలేదా అని వారు ప్రశ్నించారు ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ ఎస్సీ కాలనీల పైన ప్రత్యేకమైన దృష్టి పెట్టి కాలనీలలో శుభ్రతకు అభివృద్ధికి చర్యలు చేపట్టాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఇలాంటి స్థితికి కారకులైన అధికారులపై చర్యలు తీసుకోవాలనివాళ్లు డిమాండ్ చేశారు. జనవరిలో క్యాబినెట్లో ఎస్సీ కాలనీల స్మశాన వాటిక లకు అభివృద్ధి చేయాలని జీవో పాస్ చేసిన ఇంతవరకు దాన్ని ఎందుకు అభివృద్ధి చేయరో ప్రజలకు సమాధానం చెప్పుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలే అంబేద్కర్ రాజ్యాధికారం సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య,సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి జివెల్ నరసింహ, సభ్యులు నాగేష్, రమణ, మునిరత్నం, డిహెపిస్ సభ్యులు వెంకటేష్, నాగయ్య, శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం సద్వినియోగం చేసుకోండి



**జమ్మలమడుగు మేజర్‌న్యూస్ :** నేడు బుధవారం డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం ప్రతి ఒక్కరు చేసుకోవాలని ఆర్టీసీ డిఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు మంగళవారం ఆయన మాట్లాడుతూ డయల్ యువర్ డిఎండిపో కార్యాలయంలో ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డీ ఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రజలకు ఇవ్వని సమస్యలు ఉంటే ఈ ప్రోగ్రాం ద్వారా కింద ఇచ్చిన నెంబర్కు ఫోన్ చేసి మాట్లాడవచ్చు అని అన్నారు అంతే కాకుండా ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు నడుచుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం జమ్మలమడుగు డిపోలో పివి ప్రవీణ్ తెలిపారు. ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకుకార్యక్రమం ఉంటుందన్నారు. ప్రజలు తమ సూచనలు సలహాలను 9959225788 నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలని కోరారు.

# నేటి శాంతి ప్రేమ సమాజానికి ఆదర్శం

### – ఎఫ్సీఎన్ వ్యవస్థాపకులు డాక్టర్ గీత టామ్ దంపతులు



**కలసపాడు మేజర్ న్యూస్ :** "నీ వలె నీ పొరుగు వారిని ప్రేమించు"అనే. బైబిల్ వాక్యాన్ని' అలాగే "మానవసేవే మాధవసేవ" అనే నినాదంతో ముందుకు వచ్చి నేటి కలియుగ ప్రపంచంలో శాంతి, ప్రేమను సమాజానికి పంచి పెట్టేందుకు ముందు కొస్తున్న( ఎఫ్ సి ఎన్ )ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ వ్యవస్థాపకులైన డాక్టర్ గీత మరియు టామ్ ఎప్పుడు మరవలేమని అనాధాశ్రమంలో ఉన్న వృద్ధులు అన్నారు. వీరు పట్టు వదలని విక్రమార్కుని వలె సమాజ సేవకు అంకితమై, తాను ఎన్నుకున్న సేవా దృక్పథ జీవితంతో ముందుకు వెళుతూ తల్లి ఆశయాలను నెరవేరుస్తూ,కుల మత వర్గ వర్ణ విచక్షణభేదంలేకుండా,భగవంతుడు ఇచ్చిన జ్ఞానము తో తనదైన శైలిలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలో విద్యార్థి దశలో వారికి కావలసిన అక్కర్లను గుర్తించి వారికి పుస్తకాలను, బట్టలు, బ్యాగులు, గొడుగులు, ఇంకా అనేక రూపాలలో అనేక విధాలుగా ఎఫ్ సి ఎన్‌లో పనిచేసే కార్యకర్తల ద్వారా, పాఠశాల ప్రారంభంలోనూ వేల రూపాయల విలువ చేసే పుస్తకాలను, నోట్ పుస్తకాలను ఆయా పాఠశాలలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. అంతేకాక విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలని దృఢ సంకల్పంతో ఆరోగ్యం పట్ల ప్రతేక శ్రద్ధ తీసుకొని,చిన్నతనము నుండి వంశపారంపర్యంగా వచ్చే వ్యాధులను, మరియు గ్రహణమొర్రి వచ్చిన విద్యార్థులకు నంద్యాలలోని శాంతిరాంహాస్పిటల్ నందు ,డాక్టర్ గీత ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రముఖ హాస్పిటల్లో విద్యార్థులకు ఉచిత చికిత్సలను ఏర్పాటు చేశారు. ఇందులో స్వస్థత పొందిన అనేకమంది కుటుంబాల తల్లిదండ్రులు డాక్టర్ గీత టామ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. అలా రెండు రాష్ట్రాలలోని మారుమూల గ్రామాలలోఅనేక మెడికల్ క్యాంప్స్ పెట్టి, దీర్ఘ కాలిక వ్యాధులుఉన్న వారిని మంచి హాస్పిటల్ లో చూపించి వారికి ఆరోగ్యపరంగా ఉండాలని దే వారి దెయ్యం.



# విద్యార్థులు పట్టుదల ఆత్మవిశ్వాసం క్రమశిక్షన లను పెంపొందించుకోవాలి



### – ప్రిన్సిపాల్ సగిలి జైపాల్

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** విద్యార్థులు గొప్ప స్థాయికి చేరాలంటే పట్టుదల ఆత్మవిశ్వాసం క్రమశిక్షణ ఎంతో అవసరమని హెూలీ రోసరీ ప్రిన్సిపల్ ఎవిడెంట్ ఫాదర్ సగిలి జైపాల్ అన్నారు. మంగళవారం ఆయన విద్యార్థుల క్రీడా స్ఫూర్తి పై మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి చదువుతోపాటు ఆటలు కూడా ఎంతో అవసరమని, విద్యార్థులు సృజనాత్మక శక్తి పెంపొందించాలంటే వ్యాయామం తప్పనిసరి అని ఆయన అన్నారు. ఇటీవల రెండవ తేదీన జరిగిన జిల్లా స్థాయి స్కూల్ ఆఫ్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో హెూలీ రోసరీ పాఠశాల విద్యార్థి అయిన గడికోట అభిషేక్ వాలీబాల్ అండర్ 14 నందు తమ సత్తా చూపించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఇరువురిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు వై .గోవర్ధన్ పాల్గొన్నారు.



# సోషలిజమే ప్రపంచ మానవాళికి శరణ్యం

– సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సోషలిస్టు విప్లవ దినోత్సవ వేడుకలు సిపిఐ మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎస్టియు కార్యాలయంలో నిర్వహించు కోవడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్.నరసింహులు మాట్లాడుతూ సోషలిస్టు విప్లవం విజయవంతం ప్రపంచ కార్మికవర్గానికి ఒక మైలురాయిగా నిలిచిందన్నారు.అక్టోబర్ విప్లవం అనంతరం సోవియట్ యూనియనులో శ్రామికవర్గ ప్రజాస్వామ్య వ్యవస్థగా సోవియట్ రాజ్యాంగం సోవియట్ ప్రభుత్వం వ్యవస్థగా నిర్మించిందని,అన్ని వర్గాల ప్రజలకు సమాన హోదా కల్పిస్తూ అన్ని భాషల అభివృద్ధికి దోహదపడిందని అసమానతలు లేని సమానత్వ సాధన కోసం రష్యన్ సోషలిస్ట్ రాజ్యం పని చేసిందన్నారు.కార్పొరేట్ వ్యవస్థ కేవలం ప్రపంచంలో ఉన్న వ్యాపార వర్గానికి మాత్రమే ప్రయోజనం చేకూరుస్తుందని, సామాన్యుల,శ్రామిక కార్మిక ప్రజల రక్తమాంసాలను పీల్చి పిప్పి చేస్తుందని,ఈ సమాజం మానవ మనుగడకే ప్రమాదం అన్నారు. నేడు ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలన్ని పెట్టుబడిదారి దేశాలకు,ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వ్యాపారవర్గానికి ప్రయోజనాల కోసమే తప్ప ఏదేశ ప్రజలకు ఉపయోగం ఉండదన్నారు.ఆఖరకు పెట్టుబడిదారి సమాజం మార్పు సోషలిస్టు సమాజం ఏర్పాటుఅనివార్యమని,సోషలిస్టు సమాజమే ప్రపంచ మానవాళికి దిక్సూచి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి కె.మురళి,కార్యవర్గ సభ్యులు దేవ,తిరుమల,సూరి,రెడ్డి,శోభ పట్టణ నాయకులు రెడ్డెప్ప,అరవింద్,ఇంద్రాణి పాల్గొన్నారు.



# జపనీస్ భాషపై పట్టు సాధిస్తే ఉజ్వల భవిష్యత్తు

– మిట్స్ కళాశాల విద్యార్థులకు ప్రత్యేక ఉపన్యాసం

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఆంగ్లము మరియు విదేశీ భాషల విభాగము వారు విదేశీ బాషల యొక్క ప్రాముఖ్యతపై మంగళవారం గెస్ట్ లెక్చరర్‌ని ఏర్పాటు చేసింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నైలోని ఫంక్షనల్ కన్సల్టెంట్ అండ్ హెచ్‌ఆర్ కన్సల్టెంట్ మరియు జపనీస్ ప్రొఫెసర్ నిర్మల్ ఎఫ్రాయిమ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జపనీస్‌అనేదిశతాబ్దాలుగా మాట్లాడే మనోహరమైన భాష అన్నారు. జపనీస్ నేర్చుకోవడం ఇంజనీరింగ్ విద్యార్థులకు అనేక ప్రయోజనకరంగా ఉంటుందన్నారు.జపాన్ భాష అధునాతన సాంకేతికత మరియు ఇంజనీరింగ్ పరిశ్రమలకు ప్రసిద్ధి చెందిందని,విద్యార్థులు జపాన్‌లో పనిచేయడానికి లేదా చదువుకోవడానికి ఆసక్తి ఉన్నట్లయితే, విద్యా ర్థులు జపనీస్ తెలుసుకోవడం చాలా ముఖ్య మన్నారు.అనేక జపనీస్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కంపెనీలు గ్లోబల్ ఉనికిని కలిగి ఉన్నాయని,జపనీస్ నేర్చుకోవడం వలన మీరు టయోటా,సోనీ,పానాసోనిక్ మిత్సుబిషి వంటి కంపెనీలలో స్థానాలకు మరింత ఆకర్షణీ యమైన అభ్యర్థిగా మారవచ్చున న్నారు.దీని వలన ఉద్యోగులు తరచుగా జపనీస్ సహోద్యోగులు మరియు క్లయింట్‌లతో కలిసి పనిచేయాల్సి ఉంటుందన్నారు.జపాన్ సాంకేతిక ఆవిష్కరణలకు కేంద్రంగా ఉంది.మీరు జపనీస్ చదివి అర్థం చేసుకోగలిగితే జపనీస్ పరిశోధన పత్రాలు, సాంకేతిక పత్రాలుఇంజనీరింగ్ సాహి త్యాన్ని యాక్సెస్ చేయడం మరింత ప్రభావవం తంగా ఉంటుందన్నారు. జపనీస్ నేర్చుకోవడం అనేది విద్యార్థుల కెరీర్ అవకాశాల నుండి సాంస్కృతిక అనుభవాల వరకు వారి పరిధులను విస్తరించుకోవడానికి మంచి అవకాశమన్నారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ పి.అతహర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# 8న విద్యాసంస్థల బందును జయప్రదం చేయండి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** విద్యార్థి ,యువజన సంఘాల ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని పరిరక్షణకై – కడప లో ఉక్కు ఫ్యాక్టరీ సాధనకై నవంబర్ 8న విద్యాసంస్థల బంద్ కు మద్దతుగా సిఐటియుకడప ఉక్కు పరిశ్రమ సాధనకై విశాఖ ఉక్కు ఉద్యమానికి వెయ్యి రోజులు పూర్తవుతున్న నేపథ్యంలో విశాఖ ఉక్కు పరిరక్షణకై తలపెట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలని సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు దాసరి. విజయ్ గోపాలదాస్. ఏసుదాసుమంగళ వారం ఎన్జీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేటు వారికి చారు చౌకగా అప్పగించాలని చూస్తుందని దీన్ని వ్యతిరేకిస్తున్నామని అదేవిధంగా విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల్లో నడుస్తున్న స్టీల్ ప్లాంట్ ను మేము నడపలేము అంటూ కేంద్రం ఎందుకు చెప్తుందో అర్థం కావడం లేదు ఆనాడు కరోనాకాలంలో దేశానికే ఆక్సిజన్లు ఇక్కడి నుంచే సప్లై చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆనాడు విశాఖ స్టీల్ ప్లాంట్ స్థాపనకై 32 మంది కార్మికులు ప్రాణ త్యాగాలు చేస్తే వచ్చిన స్టీల్ ప్లాంట్ అది అటువంటి విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రవేట్ పరం చేస్తే చూస్తూ ఊరుకోమని వారు తెలిపారు. అదే కడప ఉక్కు – రాయలసీమకు హక్కు అంటూ కడపలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని ఎప్పటినుండో కోరుతున్నామని అయితే గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేశారు. అలాగే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకసారి కాక రెండుసార్లు శంకుస్థాపన చేసి శిలాఫలకం ఏర్పాటు చేశారే కానీ కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసిన పరిస్థితి లేదు. ఎందుకు వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఉంటున్న పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా కేంద్ర ప్రభుత్వాన్ని అడగడంలో వైసిపి నిర్లక్ష్యం వహిస్తుంది. ఆంధ్ర ప్రజలకు వైసీపీ ప్రభుత్వం తీవ్ర మోసం చేస్తుందని వారు తెలిపారు. వైసిపి ప్రభుత్వం నాయకుల అవినీతి లపై కేంద్ర ప్రభుత్వం చూసి చూడనట్టు ఉందని ఈరోజు వైసీపీ ప్రభుత్వం వారి ప్రశ్నించకుండా అని అడుగుతున్నామని రాష్ట్ర అభివృద్ధిని అడగవలసిన ప్రభుత్వం కేంద్రం దగ్గర చేతులు కట్టుకొని ఉండటం తగదలి అదే విధంగానే ఆంధ్రుల పౌరుషాన్ని బిజెపికి తాకట్టు పెడుతుందని ఇప్పటికైనా అధికారం పూర్తి కావస్తుంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని లేని పక్షాన ఎన్నికలు అతి దగ్గరలో ఉన్నాయి. అటు కేంద్ర ప్రభుత్వానికి ఒక రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాటాలు నేర్పుతారని తగిన బుద్ధి చెబుతారని... అలాగే నవంబర్ 8వ తేదీన విద్యార్థి , యువజన సంఘాల నాయకులు ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర విద్యాసంస్థల బంద్ కు సిఐటియు ట్రేడ్ యూనియన్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుంది.కావున ప్రభుత్వ విద్యా సంస్థలు ప్రైవేట్ విద్యా సంస్థలు అందరూ కలిసి కడప ఉక్కు రాయలసీమ హక్కు అనే నినాదానికి అదేవిధంగా విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు సంపూర్ణ మద్దతు తెలియజేసి ఈ రెండు డిమాండ్లు ఆంధ్ర రాష్ట్ర లో ఉన్న ప్రతి విద్యార్థి , యువతీ యువకులు ప్రజల హక్కులు వాటికోసం చేసే పోరాటాల్లో కలిసి రావాలని కోరారు సిఐటియు నాయకులు రాజు, నరేంద్ర ,దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బుక్కపట్నం మాజీ సర్పంచ్ టిడిపిలోనికి చేరిక



**కొండాపురం మేజర్ న్యూస్:** జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో కొండాపురం మండలం బుక్కపట్నం గ్రామానికి చెందిన దాదాపు 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినది. బుక్కపట్నం గ్రామానికి విచ్చేసిన భూపేష్ రెడ్డికి భారీ జన సందోహం నడుమ పూలమాలలు బాణసంచా పేల్చుతూ పూలు భారీ ఊరేగింపుతో స్వాగతం పలికారు. అనంతరం బుక్కపట్నం గ్రామానికి చెందిన చెక్క పెద్దిరాజు,సుబ్బరాయుడు, ధర్మ, నరసింహ, ఎర్రన్న, వీరాంజి, నడిపి, ఓబులేసు, గుర్రప్ప, రాజశేఖర్, శివ, రమణ, బాల మురళి, భరత్, నరేష్, గురు కృష్ణ, అశోక్, కుటుంబాలను జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జ్ రెడ్డి కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో దేవగుడి నారాయణ రెడ్డి , నియోజకవర్గ పరిశీలకులు మద్దూరి రామకృష్ణ , సీనియర్ నాయకులు సీఎం సురేష్ నాయుడు,రాష్ట్రకార్యదర్శి జంబాపురం రమణారెడ్డి , మండల అధ్యక్షుడు గండ్లూరు నాగేశ్వర్ రెడ్డి , తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

# రాణీ తిరుమల దేవి కళాశాలలో మెగా జాబ్ మేళా

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** స్థానిక మైదుకూరు రోడ్డు లోని రాణీ తిరుమలదేవి డిగ్రీ కళాశాలలో ఈ నెల 11వ తేదీ శనివారం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. క్యూ ఏ, క్యూసి, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ లలో ఉద్యోగాలకై బిఎస్సీ కెమిస్ట్రీ,బికాం,బిఏ,ఎమ్మెసీ,బిఫార్మసీఐటీఫిట్టర్, మెకానికల్ విభాగాలలో 2020,2021,22,23పాసైనవారుఅర్హులని వివరించారు. కావున ఆసక్తి, అర్హత కలిగిన వారు కళాశాల ప్రాంగణంలో 11వ తేదీ 9.30 గంటలకు ఆన్లైన్ పరీక్ష లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# స్కూటర్ ఢీకొని రైతుకు తీవ్ర గాయాలు



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** స్కూటర్ ఢీకొని ఓ రైతు తీవ్రంగా గాయపడ్డ సంఘటన మంగళ వారం సాయంత్రం పిటిఎం మండలంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని రంగసముద్రం పంచాయతీ బొంతవారిపల్లెకు చెందిన వెంకట రమణప్ప కుమారుడు రైతు లక్ష్మీనారాయణ (50) వ్యవసాయ పనుల నిమిత్తం పిటిఎంకు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా మార్గమధ్యంలోని స్వర్ణ వారి పల్లి బ్రిడ్జి వద్ద ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని బైకు లక్ష్మీనారాయణ ను ఢీకొని వెళ్ళిపోయింది. ఈ ప్రమాదంలో కాళ్లు చేతులు విరిగి తీవ్రంగా గాయపడిన బాధ్యత రైతుని స్థానికులు గుర్తించి 108 వాహనములు వెంటనే బి కొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అతని పరిస్థితి ఆందోళనకరంగా ఉందని మెరుగైన వైద్యం కోసం మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి అతని తిరుపతికి రిఫర్ చేయడంతో రుయాకు వెళ్లారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీంద్రబాబు తెలిపారు

# అవధూత కొండయ్య స్వామి ఆశీస్సులతో రాష్ట్రస్థాయి వృషభ రాజుల బండలాగు పోటీలు

రెండవ రోజుకు చేరుకున్న రాష్ట్రస్థాయి సీనియర్ విభాగం వృషభ రాజుల బండలాగు పోటీలు ఘన విజయం





**మైదుకూరు మేజర్ న్యూస్ :** అవధూత కొండయ్య స్వామి ఆశీస్సులతో రాష్ట్రస్థాయి వృషభ రాజుల బండలాగు పోటీలు జాక్పాట్ లో మొదటి బహుమతి 3 లక్షలు రెండవ బహుమతిగా 2 లక్షలు మొదటి రోజు ముగించుకొని రెండవ రోజుకు చేరుకున్న వృషభ రాజుల బండలాగు పోటీలు ఘనవిజయం సాధించాయి. చెక్కభజన నిత్యం అన్నదాన కార్యక్రమాలతో తండోప తండాలుగా వచ్చిన జన సమూహాల మధ్య ఎంతో సంబరంగా సాగాయి.ఏడవ తేదీ మంగళవారం శ్రీ శ్రీ శ్రీ దిగంబర అవధూత కొండయ్యస్వామి 42వ జన్మదిన వేడుకల శుభసంధర్బంగా రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు ధరణితిమ్మాయపల్లె గ్రామం మైదుకూరు మండలం వైయస్సార్ కడప జిల్లాలో సీనియర్స్ విభాగం విజేతలు లిస్ట్1.వ స్థానం సాధించిన వారు ఆర్ కె బుల్స్అత్తోట శిరీష చౌదరీ శివకృష్ణ చౌదరివేటపాలెం గ్రామం బాపట్ల జిల్లా(లయన్,సింహ)2600అడుగుల దూరాన్ని లాగి1,58,118 రూపాయలు గెలుచుకున్నారు. 2.వ స్థానం సాధించినవారు.ఉప్పరీ సుందరప్ప పందికోన గ్రామం కర్నూల్ జిల్లా బ్లాక్ టైగర్ అండ్ భగీరథ 2496.10 అడుగుల దూరాన్ని రాగి రెండవ స్థానంలో బహుమతిగా 1,08,118/- రూపాయలు గెలుచుకున్నారు.3.వ స్థానం సాధించినవారు ఎస్ఎస్ బుల్స్డి. వెంకటసుధాకర్,అనంతవరం గ్రామంబాపట్ల జిల్లా 2402.8అడుగుల దూరాన్ని లాగి75,118 రూపాయలు గెలుచుకున్నారు.4.వ స్థానం సాధించిన వాడుమంగలి నాగయ్య పి ఆర్ పల్లె గ్రామం నంద్యాల జిల్లా 2271.7 అడుగులు లాగి50118 రూపాయలు గెలుచుకున్నారు. 5.వ స్థానం సాధించిన వారుద్వార్శల గురివిరెడ్డి వై ఎం ఆర్ కాలనీ వైయస్సార్ కడప జిల్లా(మాన్సర్, టైగర్)2270.10అడుగుల దూరాన్ని లాగి బహు మతిగా 25118 రూపాయలు గెలుచుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలోవ్యాఖ్యతలుసదాశివరెడ్డి ,నారాయణస్వామి, చంద్రమోహన్ రెడ్డి ,ఇట్లు గ్రూప్ అడ్మిన్లు,లింగాల రేవంత్, ఎస్.కె. గని,దాసరి కృష్ణ , లైవ్ కవరేజ్ మిధున్ ఒంగోలు బుల్స్ అనిల్ బుల్ రేసింగ్ బుల్ రేసింగ్ క్లబ్ విన్నీ ఒంగోలు బుల్స్‌రాజు క్రియేటివిటీ ద లైఫ్ ఆఫ్ ఒంగోలు క్యాటిల్స్ పాల్గొనడం జరిగింది.

# 15న విజయవాడలో సిపిఎం ప్రజారక్షణ బేరి బహిరంగ సభను జయప్రదం చేయండి

## సిపిఎం ఆధ్వర్యంలో గోడ పత్రాలు విడుదల



**మైదుకూరు మేజర్ న్యూస్ :** దేశంలో రాష్ట్రంలో బిజెపి వైసిపి ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ అసమానతలు లేని అభివృద్ధి కావాలి అంటూ లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ కోసంసిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నబస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రాంతాల్లో జరుగుతుందని బస్సు యాత్ర ముగి ంపు బహిరంగ సభ ఈనెల 15న విజయవాడలో జరగనున్నదని ఈ బహిరంగ సభకు ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలంటూ సిపిఎం జిల్లా కార్యదర్శి వరకు సభ్యులు జి,శివ కుమార్ కోరారు. మంగళవారం మైదుకూరులోని సుందరయ్య నగర్ నందు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మహాసభ గోడపత్రాలు, స్టిక్కర్లు, కరపత్రాలు, విడుదల చేశారు అనంతరం శివకుమార్ మాట్లా డుతూ బిజెపి పరిపాలన మొత్తం అస్త వ్యస్తంగా తయారైందని బిజెపి బుల్డోజర్ రాజకీ యాలతో అన్నదమ్ముల్ల సమైక్యంగా మెలగవలసిన ప్రజల మధ్య విద్వేషాలు రాజేస్తుందని బిజెపి పాలనలో మైనార్టీ ప్రజలకు భద్రత లేకుండా పోతుందని, స్త్రీలను నడిరోడ్డు మీద నగ్నంగా ఊరేగించిన అదేదో ఘనకార్యం ఉన్నట్లు మోడీ ప్రభుత్వం వ్యవ హరిస్తుందని వారు దుయ్యబట్టారు, కోట్లాదిమంది కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్ లను తెచ్చిందని నరేంద్ర మోడీ పాలనలో దేశంలోని అన్ని వర్గాల ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని వారు ఆరోపిం చారు, కేంద్ర ప్రభుత్వానికి తామేమి తీసిపోమ న్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని కార్పొరేటర్ సేవలో తరిస్తూ రాష్ట్రంలోని పోర్టులను ఆదానికి కట్టబడుతుందని వారన్నారు, రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపిని పల్లెత్తు మాట కూడా అనే ధైర్యం వైసీపీకి లేదని23 మంది ఎంపీ లు ఉన్న ప్పటికీ రాష్ట్రానికిఏమాత్రం అభివృద్ధి జరగలేదని వారన్నారు,అసమానతలు లేని అభివృద్ధి జరగాలని సిపిఎం నినదిస్తుందని వారు తెలిపారు ఈనెల 15న విజయవాడలో జరిగే బహిరంగ సభలో రాష్ట్ర సమగ్ర అభివృద్ధి మీద సిపిఎం ప్రణాళిక ప్రకటిస్తుందని వారు తెలిపారు ,ఈ బహిరంగ సభ కార్యక్రమానికి సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి పోలీట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ బివి రాఘవులు హాజరు కానున్నరని ప్రజలందరూ వేలాదిగా పాల్గొని బహిరంగ సభ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్ఎం షరీఫ్ మండల కమిటీ సభ్యులు గురవయ్య, ఓబయ్య, నాయకులు పోలయ్య బాలరాజు, సుధాకర్, ఇమామ్ లక్ష్మీదేవి మేరీ,రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# బైకు అదుపుతప్పి పడి ఇద్దరికీ తీవ్ర గాయాలు

– గాయపడ్డ వారిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరం....



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** కుక్క తెచ్చిన అనర్థానికి బైకు అదుపు తప్పి పడడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడి మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో చేరారు. వారిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం కుటుంబీకులు బాధితున్ని తిరుపతికి తరలించారు. పుంగనూరు మండలంలో మంగళవారం సాయంత్రం జరిగిన ఘటనపై పోలీసులు, బాధితుల కుటుంబీకులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని మల్ల సముద్రానికి చెందిన నిహారిక (30) పుంగనూరు లో హొటల్ నడుపుతోంది. హొటల్ వద్దకు గ్రామానికి చెందిన కె శ్రీనివాసులు(61) బైకులో కూర్చొని బయలుదేరింది. స్కూటర్ మార్గమధ్యంలోని పుంగనూరు ఇటుక నెల్లూరు వద్దకు రాగానే నల్లగుట్ట పల్లి వద్ద కుక్క అడ్డు రావడంతో బైకు అదుపుతప్పి పడి తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ ఇద్దరిని స్థానికులు 108 వాహనములు పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పెద్దమ్మ చికిత్స అనంతరం అక్కడి నుంచి మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి వారికి మెరుగైన వైద్యం అందించారు. శ్రీనివాసులుపరిస్థితివిషమంగాఉండడంతోడాక్టర్ల సలహా మేరకు కుటుం బీకులు వెంటనే అతని తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పుంగనూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మద్యం మత్తులో యువకుడి దారుణ హత్య

**చెన్నూరు మేజర్ న్యూస్:** కడప కర్నూలు జాతీయ రహదారి కొత్తరోడ్డు పై సోమవారం రాత్రి 12 గంటలకు ఖాజీపేట మండలం చమ్మలపల్లె గ్రామ పంచాయతీలోని బాలానగర్ కు చెందిన ఈరి ప్రణయ్ కుమార్ (26) దారుణ హత్యకు గురయ్యాడు.పోలీసుల ప్రాథమిక సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి ఖాజీపేట మండలం చమ్మలపల్లి గ్రామ పంచాయతీలోని బాలానగర్ కు చెందిన ఈరి ప్రణయ్ కుమార్ తన స్నేహితులతో కలసి చెన్నూరులో మద్యం సేవించేందుకు రావడం జరిగింది.కాగా ఈరి ప్రణయ్ కుమార్ స్నేహితులతో పాటు మద్యం సేవించడం జరిగింది.అయితే మద్యం మత్తులో వారిలో వారు గొడవ పడడంతో ఈరి ప్రణయ్ ను కత్తితో పొడవడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడని మిగిలిన స్నేహితులు పారిపోయారని సమాచారం.మృతిచెందిన ప్రణయ్ ను పోస్టార్టం నిమిత్తం కడప రిమ్స్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# సమాజానికి ప్రాణసమానం ప్రజాస్వామ్యం, లౌకికతత్వం

**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** సమాజానికి ప్రాణసమానం ప్రజాస్వామ్యం, లౌకికతత్వం అని ప్రొ. చిన్న మునిస్వామి నాయుడు అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం శాస్త్రీయ దృక్పథ జాతీయ ప్రచార ప్రారంభ సమావేశం గౌతమ్ హైస్కూలు నందు జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొ. చిన్న మునిస్వామి నాయుడు మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథ ప్రచారం భారతదేశం అంతటా నవంబర్ 7వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వతేదీ వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ ప్రచారంలో భాగంగా "ప్రజాస్వామ్యం కోసం సైన్స్ – లౌకికతత్వం కోసం సైన్స్" అనే అంశాలపై దేశవ్యాప్త ప్రచారం అనేక సైన్స్ సంస్థలు చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్, జెవివి జిల్లా అధ్యక్షులు పోలంకి శ్రీరాములు మాట్లాడుతూ మనిషిప్రశ్నించడం,ఆలోచించడంఎంతోఅవసరం అని అన్నారు. శాస్త్రీయంగా మన జీవన విధానం ఉండాలని అందుకోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని అన్నారు. శాస్త్రీయ దృక్పథం దేశంలో పరిఢవిల్లాలంటే ప్రజా స్వామ్యం, లౌకికతత్వం కాపాడబడాలని పేర్కొన్నారు. అందుకోసం పౌరు లందరూ పాటుపడాలని కోరారు. ఈ జాతీయ ప్రచారంలో భాగంగా కళా జాత, సైన్స్ ప్రదర్శనలు, పుస్తక ప్రదర్శనలు మొదలగు అనేక కార్యక్రమాలను రూపొందించడం జరిగిందని వారు అన్నారు. గౌతమ్ హైస్కూల్ యాజమాన్యంటి. సుధీర్‌నాయుడుజిల్లానాయకులుడా.మురుకూటి సూర్యనారా యణ రెడ్డి, నంగా రాజేష్, ఆశ్రిత్, భాస్కర్ రెడ్డి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# 14 నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** స్థానిక పట్టణం లోని రామేశ్వరం బాల బాలికల గ్రంథాల యంలో ఈ నెల 14 నుండి 20వతేదీవరకు 56వ జాతీయ గ్రంథాల యవారోత్స వాలను నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ రికార్డు అసిస్టెంటు వి.ఇబ్రాం సాహెబ్‌తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులకు క్విజ్, చిత్ర లేఖనం,వ్యాసరచన మొదలగు పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు 20వ తేదీన బహుమతులను ప్రధానం చేస్తామని తెలియజేశారు. పోటీలో పాల్గొను విద్యార్థులు తమపేర్లను గ్రంథాలయంలో నమోదు చేసుకోవాలని తెలిపారు.

# రెండు స్కూటర్ లు ఢీకొని ఇరువురి స్కూటర్ లిస్టులకు తీవ్ర గాయాలు



**రామాపురం మేజర్ న్యూస్ :** కర్నూలు–చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం. కసి రెడ్డి గారి పల్లి పంచాయతీ. మేదరపల్లి వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు స్కూటర్లు ఢీకొని శివ మరో వ్యక్తికి తలలకు తీవ్ర గాయాలు అయినట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు. పోలీసుల కథన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వీరబల్లి మండలం ఉప్పరపల్లికుచెందిన శివ రామాపురం మండలం గోపగుడిపల్లి సమీపంలోనే ఉన్న హెచ్ పి గ్యాస్ పైప్ లైన్ లో పనిచేస్తు AP 39 K 1763 నెంబర్ గల స్కూటర్లో ఇంటికి వెళుతుండగా మేదరపల్లె వద్దకు రాగానే కుక్కను తప్పించబోయి రామాపురం నుంచి కడప వైపు వెళ్తున్నAP 39 FD 7474 నెంబర్ నెంబర్ గల స్కూటీలో మరో వ్యక్తి వెళుండగా మేదరపల్లి వద్దకు రాగానే రెండు స్కూటర్లు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ఇరువురికి తలలకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. కొత్త రోడ్ నారాయణపురం పోలీస్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు చెకింగ్ చేస్తున్న ఎస్ఐ సిబ్బంది విషయం తెలుసుకొని వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. తీవ్ర రక్త గాయాలతో పడి ఉన్న వ్యక్తులను వారి ఇరువురిని 108 వాహనంలో కడప రిమ్స్ కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

# అపరాధ రుసుంతో అక్రమ మద్యం కేసులు కొట్టివేత

ములకలచెరువు,మేజర్ న్యూస్ : మొదటిసారి పది లీటర్ల అక్రమ మద్యం కేసులో పట్టుబడిన వారికి అపరాధ రుసుము ద్వారా కేసులు మాఫీ చేసుకోవచ్చని ఎస్ఈబి సీఐ మల్లిక తెలిపారు . మంగళవారం ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ కర్ణాటక అక్రమ మద్యంతో పట్టు బడిన వారు మద్యం మదింపు బాటు ఐదు రెట్లు అధిక అపారాధరుసుం చెల్లించాలన్నారు. ఆంధ్ర మద్యంతో పట్టుబడినవారు మూడురెట్లు అపారాధరుసుం చెల్లించి కేసుమాఫీ చేసుకొనేలా ప్రభత్వం అవకాశము కల్పించిందన్నారు.

# మెప్మా సిబ్బందితో సమీక్ష సమావేశం

## మెప్మా పథక సంచాలకులు వై సురేష్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ నందుమెప్మా సెక్షన్ సిబ్బందితోఆర్పీలతో సమీక్ష సమావేశం నిర్వహించడమైనది .ఈ కార్యక్రమంలో మెప్మా పథక సంచాలకులు వై సురేష్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న నవరత్నాలు పథకాలలో భాగంగా మెప్మా కు సంబంధించి జగనన్న తోడు, పి ఎం. స్వనిది జగనన్న మహిళా మార్ట్,మహిళా ప్రగతి యూనిట్స్, ఆహా క్యాంటీన్,మరియు అర్బన్ మార్కెట్ గురించి కులం కుశంగా రివ్యూ చేయడం అయినది. ఈ కార్యక్రమాల్లో భాగంగా కమిషనర్ వి.వి. నరసింహారెడ్డి మాట్లాడుతూ మెప్మా ద్వారా అన్ని విధాలుగా మహిళలకు పథకాల అందించడంలో ముందుండాలని,అదే విధంగా జగనన్న హౌసింగ్ కాలనీ లబ్ధిదారులతో 35 వేల రూపాయల వాటదనాన్నికట్టని వారితో వెంటనే కట్టించాలని తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో మెప్మా అధికారి ఎల్. గంగులయ్య నాగన్న హరిత ఆర్పీలు పాల్గొన్నారు.

# నారాయణరెడ్డిని పరామర్శించిన ముక్కా సాయి వికాస్ రెడ్డి

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం బొమ్మ వరం నారాయణ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా నేడు వారి స్వగృహం నందు ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానందరెడ్డితనయుడుముక్కాసాయివికాస్ రెడ్డి పరామర్శిం చారు. సింగమల మల్లికార్జున రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, చింత గుండల్ రెడ్డి, ముక్కావారి పల్లి సర్పంచ్ అరవ శ్రీధర్ పాల్గొన్నారు.

